# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్ 26.10.2024 | 24 క్యారెట్లు 80,215.00 | కిలో వెండి 1,07,000.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:137

www.vishalabharati.com




## ప్రభుత్వ భూములకు రక్షణేది ?

- ప్రైవేటు సర్వే నెంబర్లతో ప్రభుత్వ భూముల క్రయవిక్రయాలు
- యథేచ్ఛగా సాగుతున్న అక్రమ దందా
- అనుమతులు లేకున్నా ప్రైవేటు సర్వే నెంబర్లను చూపుతూ క్రయవిక్రయాలు
- సిటీ శివారుల్లో వెలుగులోకి వస్తున్న రియల్ మోసాలు
- అయినా చోద్యం చూస్తున్న ప్రభుత్వ యంత్రాంగం

..మిగతా 3 లో

# మళ్లీ నేనే సీఎం

## రాష్ట్రంలో పదేళ్లు మా ప్రభుత్వమే

- స్టేచర్ కాదు స్టేట్ ఫ్యూచర్ ముఖ్యం
- ఫస్ట్ టైమ్ బీఆర్ఎస్ వ్యతిరేకతతో ఓటు
- ఇప్పుడు కాంగ్రెస్‌పై ప్రేమతో వేస్తారు
- పథకాల లబ్ధిదారులే మా ఓటర్లు
- ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకుంటాం
- 25 లక్షలకు పైగా కుటుంబాలకు రుణమాఫీ
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- 2027లో డీలిమిటేషన్‌కు కేంద్రం ప్లాన్
- దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా ప్రయత్నాలు చేస్తా
- వీటిపై దేశవ్యాప్తంగా చర్చ జరిగేలా చూస్తాం
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్



రెండోసారి కూడా తానే ముఖ్యమంత్రిని అవుతానని సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఇందులో ఎలాంటి సందేహాలు అవసరం లేదన్నారు. ఫస్ట్ టైమ్ బీఆర్ఎస్ పై వ్యతిరేకతతో కాంగ్రెస్ కు ఓటు వేశారని, సెకండ్ టర్మ్ లో తమపై ప్రేమతో ఓట్లు వేస్తారని సీఎం వెల్లడించారు.

..మిగతా 2 లో

## ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే.. ఒక్కొక్కడికి తోడ్కలు తీస్తాం

- ఫేక్ జర్నలిస్టులకు ఇక మూడిందే
- ఆడవారి గురించి మాట్లాడే సంస్కృతి ఎక్కడిది..?
- కేసీఆర్ మీ పిల్లలకు చెప్పు.. హద్దు దాటితే దాని ఫలితం చూపిస్తాం
- అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ వార్నింగ్

..మిగతా 2 లో

## నా ఫొటోలు మార్ఫింగ్ మానసిక వేదనకు గురిచేశారు

- సోషల్ మీడియా వల్ల కుమిలిపోయా
- సోషల్ అనర్థాలపై చర్చ జరగాల్సిందే
- బీఆర్ఎస్‌పార్టీ అబద్ధాలపై నడుస్తోంది
- అసెంబ్లీలో మంత్రి సీతక్క ఆగ్రహం



..మిగతా 2 లో

## డీలిమిటేషన్‌పై దుష్ప్రచారం



- దక్షిణాదిలో సీట్లు తగ్గుతాయని అబద్ధాలు
- బలవంతంగా హిందీని ఎక్కడా రుద్దడం లేదు
- తమిళనాడు సీఎం ప్రజల్ని రెచ్చగొడుతున్నారు
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం

..మిగతా 2 లో



## బీజేపీలో అసమర్థులు

- వారు వెళ్తేనే పార్టీకి అధికారం
- ఓవైసీకి మెంటల్ ఎక్కింది
- ట్రీట్‌మెంట్ ఇప్పించాలని సీఎం రేవంత్‌ను కోరుతున్నా
- ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

..మిగతా 4 లో

## లేడీస్ ఐపీఎల్-3 విజేత ముంబయి

- ఫైనల్లో పోరాడి ఓడిన ఢిల్లీ
- ఉత్కంఠభరితం సాగిన మ్యాచ్
- రెండో సారి టైటిల్‌ను సొంతం చేసుకున్న ముంబై



విశాలభారతి, స్పోర్ట్స్ బ్యూరో: మహిళల ఐపీఎల్ విజేతగా ముంబయి నిలిచింది. ఢిల్లీతో జరిగిన ఉత్కంఠభరిత మైన ఫైనల్ మ్యాచ్‌లో 8 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. రెండోసారి టైటిల్‌ను సొంతం

..మిగతా 2 లో



## సస్పెన్షన్ ఎత్తేయండి

- స్పీకర్‌పై ఏకవచనంతో మాట్లాడలేదు
- సభ సాంప్రదాయాలు ఉల్లంఘించలేదు
- స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వినతి

2 లో

## టెండర్లలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు

- కర్ణాటక ప్రభుత్వం తాజా నిర్ణయం
- ఇది రాజ్యాంగంపై దాడి
- త్వరలోనే దీనిపై కోర్టుకెళతామన్న బీజేపీ
- రాహుల్ కుట్రలో భాగమే: రవిశంకర్ ప్రసాద్

..మిగతా 2 లో




## 64 మంది మావోయిస్టుల లొంగుబాటు

- అందరూ జనజీవన స్రవంతిలో కలవాలి
- కేంద్ర కమిటీలో తెలంగాణ వారే ఎక్కువ
- మల్టీజోన్–1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలభారతి, స్టేట్ బ్యూరో: కాలం చెల్లిన సిద్ధాంతాలతో ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకుంటున్న మావోయిస్టులు అడవులను వదిలి జనజీవన స్రవంతిలో కలవాలని మల్టీజోన్ 1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ అధికారులు ఆదివాసీల అభ్యున్నతి, సంక్షేమం కోసం చేపడుతున్న 'ఆపరేషన్ చేయూత' కార్యక్రమం ద్వారా 64 మంది మావోయిస్టులు ఆయన ఎదుట శనివారం లొంగిపోయారు. ఈ సందర్భంగా కొత్తగూడెం పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల

..మిగతా 4 లో

## బెట్టింగ్ యాప్స్‌పై యుద్ధం

- యువతలో మార్పు తీసుకొద్దాం
- బెట్టింగ్ నివారణ ఉద్యమంలో చేరండి
- నెటిజన్లకు సజ్జనార్ సందేశం
- హర్షసాయిని అన్‌ఫాలో చేయాలని రిక్వెస్ట్



విశాలభారతి, స్టేట్ బ్యూరో: గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ హాట్ టాపిక్‌గా మారింది. చాలా మంది యువత ఈ బెట్టింగ్ యాప్స్‌కు బానిసై.. అప్పుల బారిన పడి, తీర్చలేక ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. ఇక ఈ బెట్టింగ్ యాప్స్‌ను చాలా మంది సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ప్రమోట్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఐపీఎస్ అధికారి, టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తనదైన శైలిలో వారికి చుక్కలు చూపిస్తున్నారు. అమాయక యువకులను లక్ష్యంగా చేసుకుని బెట్టింగ్ యాప్‌ల వైపు మళ్లించే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై చర్యలు

..మిగతా 4 లో

## రాయలసీమ లిఫ్ట్‌పై ఏపీకి ఎదురుదెబ్బ

- ఎత్తిపోతలకు పర్యావరణ అనుమతి నిరాకరణ
- తవ్విన ప్రాంతాన్ని మొత్తం పూడ్చేయాలి
- మళ్లీ విధి విధానాల జారీకి కేంద్రం నిర్ణయం
- ఇది కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



..మిగతా 4 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
26.10.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# సస్పెన్షన్ ఎత్తేయండి

విశాలభారతి, స్టేట్ బ్యూరో: సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను బీఆర్‌ఎస్ శాసనసభాపక్షం కోరింది. అసెంబ్లీలోని స్పీకర్ కార్యాలయంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, సుధీర్‌రెడ్డి, గంగుల కమలాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మాధవరం కృష్ణారావు, పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద్, సబితా ఇంద్రారెడ్డి శనివారం సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిసి ఈమేరకు వినతిపత్రం అందజేశారు. స్పీకర్‌పై జగదీశ్‌రెడ్డి ఏకవచనంతో మాట్లాడలేదని, సభాసంప్రదాయాలను ఉల్లంఘించలేదని వారు పేర్కొన్నారు. సస్పెన్షన్‌పై ఫ్లోర్ లీడర్ల అభిప్రాయాలు గాని, బీఆర్‌ఎస్ వివరణ గానీ, సస్పెన్షన్‌కు గురైన సభ్యుడి వివరణ గానీ తీసుకోకుండా ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తీసుకుందన్నారు. కాగా, శనివారం అసెంబ్లీ ప్రారంభమైన వెంటనే హరీశ్‌రావు సభలోనూ ఈ విషయాన్ని ప్రస్తావించారు. జగదీశ్‌రెడ్డి అమర్యాదగా, ఏకవచనంతో మాట్లాడలేదని, స్పీకర్‌పై తమ పార్టీకి, జగదీశ్‌రెడ్డికి గౌరవం ఉందని.. సస్పెన్షన్‌పై పునఃపరిశీలన చేయాలని ప్రసాద్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు.

# మళ్లీ నేనే సీఎం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఇప్పటి వరకు తాను చెప్పిందంతా నిజమైందని, భవిష్యత్ లోనూ అదే జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం ఆయన అసెంబ్లీలో మీడియాతో చిట్ చాట్ చేశారు. తమ పని చేసుకుంటూ ముందుకు సాగుతామని, ఎవరి విమర్శలకూ భయపడేది లేదన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులే తమ ఓటర్లు అంటూ వివరించారు. ఇచ్చిన ప్రతీ హామీని ప్రభుత్వం నిలపెట్టుకుంటుందన్నారు. తనకు స్టేచర్ ముఖ్యం కాదని, ప్రజల ఫ్యూచర్ మాత్రమేనని వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 25 లక్షలకు పైగా కుటుంబాలకు రుణమాఫీ జరిగిందన్నారు.

**మహిళలను కోటీశ్వరులను చేస్తాం..**

అంటే ఒక కుటుంబంలో నలుగురు ఉన్నా, రుణమాఫీ లబ్ధిదారుల సంఖ్య కోటి కింద పరిగణించాల్సి ఉంటుందన్నారు. ఇక త్వరలో కోటి మంది మహిళలకు తప్పనిసరిగా లబ్ధిని చేకూరుస్తామన్నారు. రైతులు, యువత, మహిళలంతా తమకే ఓటేస్తారని ఆయన క్లారిటీ ఇచ్చారు. పేదలకు పరిపుష్టిగా ఆర్థిక, సంక్షేమంగా బలోపేతం చేసే వరకు తాను నిర్విరామంగా కృషి చేస్తానని నొక్కి చెప్పారు.

**డీలిమిటేషన్‌పై చర్చ జరగాలి..**

ఇక జనాభా లెక్కల గురించి జిల్లా కలెక్టర్లను కేంద్రం బడ్జెట్ అంచనాలు అడిగిందని, 2026లో పూర్తి చేసి 2027లో జనాభా లెక్కలు నోటిపై చేస్తారనే అంచనా ఉన్నదన్నారు. దీనికి అనుగుణంగా కేంద్రం డిలిమిటేషన్ కు సమాయత్తమవుతుందన్నారు. అందుకే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా తమ ప్రయత్నాలు చేస్తుందన్నారు. దక్షిణాది రాష్ట్రాలన్నింటినీ ఏకం చేసేందుకు చొరవ తీసుకుంటామన్నారు. ఇప్పటికే తమ ఎంపీలు సంప్రదింపులు చేస్తున్నారని వివరించారు. జనాభా ప్రాతిపాదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే సౌత్ స్టేట్స్ తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. నార్త్ స్టేట్స్ కు భారీగా నియోజకవర్గాలు పెరుగుతాయన్నారు. వీటిపై చర్చ జరగాల్సిన అవసరం ఉన్నదన్నారు.

# నా ఫొటోలు మార్ఫింగ్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



సోషల్ మీడియాపై నియంత్రణ అవసరం అని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. నా ఫొటోలు మార్ఫింగ్ చేసి మానసిక క్షోభకు గురి చేశారు అని సీతక్క ఆరోపించారు. సోషల్ మీడియా వల్ల కుమిలిపోయానని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోషల్ మీడియాపై మాట్లాడారు. సోషల్ మీడియా నియంత్రణపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం చాలా రిలీఫ్‌గా అనిపించింది అని మంత్రి సీతక్క వెల్లడించారు. అసెంబ్లీ లాబీలో మీడియా ప్రతినిధులతో మంత్రి సీతక్క చిట్‌చాట్ చేశారు. సోషల్ మీడియా పోస్టులు కొన్ని సార్లు తనను డీమోరల్ చేశాయని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు.

**మహిళలు రాజకీయాల్లో ఎదగడమే కష్టం**

మహిళలు రాజకీయాల్లో ఎదగడమే కష్టం.. అలాంటిది తాము ఈ స్థాయికి వచ్చినా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. 'సోషల్ మీడియాను ఎంతలా సోషల్ సర్వీస్‌కు వాడుకున్నానో అంతే ఇబ్బందులకు గురయ్యాను. కరోనా సమయంలో అందించిన సేవలపై కూడా విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ దీనిని కేవలం బురదజల్లేందుకే వాడింది'అంటూ మంత్రి సీతక్క తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'సోషల్ మీడియా కుటుంబాలను బజారుకీడుస్తుంది. బాడీ షేమింగ్, ఫొటోలు మార్ఫింగ్, అనవి అన్నట్లుగా చెప్తున్నారు. గతేడాది నుంచి ఇది మరీ ఎక్కువ అవుతుంది'అని మంత్రి సీతక్క వెల్లడించారు.

**సోషల్ మీడియా కట్టడి అవసరం**

'బీఆర్ఎస్ పార్టీ అబద్ధాలపైనే నడుస్తోంది. సోషల్ మీడియా ద్వారా మాపై బురదచల్లుతున్నారు. సోషల్ మీడియా అనర్థాలపై రేవంత్ మాట్లాడడం సంతోషం'అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. 'అన్నా, చెల్లెల్లు చేతిలో చెయ్యి వేసుకున్నా.. మరోకరకంగా చూపుతున్నారు. చివరకు నిజమే గెలుస్తుంది. సోషల్ మీడియా కట్టడి అవసరం. సోషల్ మీడియా ద్వారా మాపై బురద చల్లుతున్నారు.. కడుక్కోవడం మా వంతు అవుతుంది' అంటూ మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు.



# రజకుల అభ్యున్నతికి కృషి చేస్తాం

- చాకలి ఐలమ్మ వర్ధంతి, జయంతిని ఘనంగా నిర్వహిస్తాం
- రజక ఫెడరేషన్ కోసం కృషి చేస్తా
- బాగ్‌లింగంపల్లిలో ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు కృషి
- ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రజక సోదరుల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. శనివారం నాడు రజకుల ఆత్మగౌరవ సభ హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ ఆత్మగౌరవ సభకు పీషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా సాయి కుమార్ మాట్లాడుతూ.. రజకుల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ వర్ధంతి, జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. రజక కులస్థుల వినతి మేరకు వీరనారి ఐలమ్మ విగ్రహా ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అలాగే రజక ఫెడరేషన్ ఏర్పాటు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, రజకులు పాల్గొన్నారు.



# ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే..

# ఒక్కొక్కడికి తోడ్కలు తీస్తాం



- ఫేక్ జర్నలిస్టులకు ఇక మూడిందే
- ఆడవారి గురించి మాట్లాడే సంస్కృతి ఎక్కడిది..?
- కేసీఆర్ మీ పిల్లలకు చెప్పు
- హద్దు దాటితే దాని ఫలితం చూపిస్తాం
- అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ వార్నింగ్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ప్రభుత్వం, నాయకుల గురించి ఇష్టమొచ్చిన్నట్లు మాట్లాడితే తోడ్కలు తీస్తామని సీఎం రేవంత్ అన్నారు. ఫేక్ జర్నలిస్టులు ముసుగేసుకుని వస్తే గుడ్డలు ఊడదీసి కొడతామన్నారు. కేసీఆర్ మీ పిల్లలకు చెప్పు. హద్దు దాటితే, మాట జారినా దాని ఫలితం ఎలా ఉంటుందో చూపిస్తామన్నారు. శనివారం నాడు అసెంబ్లీ వేదికగా సోషల్ మీడియా వల్గర్ కామెంట్స్‌పై మాట్లాడిన సీఎం రేవంత్.. 'కొంతమంది మా కుటుంబ సభ్యులు, ఆడబిడ్డల మీద ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్నారు. ప్రజా జీవితంలో ఉన్నాం కదా అని ఓపిక పడుతున్నాం. లేదంటే ఒక్కడూ బయట తిరగలేడు. మీ అమ్మపై, చెల్లిపై ఇలాంటి పోస్టులు పెడితే ఊరుకుంటారా? హద్దు దాటితే ఇకపై ఊరుకునేది లేదు. ఆడపిల్లల వీడియోలు తీసి పోస్ట్ చేస్తే ఎలా? జర్నలిస్టు అంటే వివరణ ఇవ్వండి. ముసుగేసుకుని వస్తే గుడ్డలు ఊడదీసి కొడతాం' అంటూ ఆగ్రహంతో ఊగిపోయారు.

**జర్నలిస్టులు ఎవరు..?**

ఐఅండ్‌పీఆర్, డీఏవీపీ పత్రికలు, ప్రసారా సాధనాలున్నవారే జర్నలిస్టులా? లేక యూట్యూబ్ పెట్టుకుని ఏదిపడితే అది మాట్లాడిన వారు జర్నలిస్టులా తమ క్లారిటీ ఇవ్వాలని జర్నలిస్ట్ సంఘాల నాయకులను కోరారు. నాకు రక్తం మరుగుతోంది. మీకు కుటుంబాలు లేవా? భార్యా పిల్లలు లేరా? అని మండిపడ్డారు. ఇకపై తప్పుడు ప్రచారం చేసినా, వల్గర్ కామెంట్స్ చేసినా, ఆడబిడ్డల గురించి బూతులు మాట్లాడితే ఇప్పటి నుంచి తోడ్కలు తీస్తానన్నారు. తెలంగాణ సమాజం ఇదేనా? రజకార్లకు, నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గడ్డ ఇది. ఈ చైతన్యమైన ప్రాంతంలో ఎదురించి నిలబడిన వాడు మొనగాడు. అలాంటి ప్రాంతాన్ని నాశనం చేసి, విష సంస్కృతిని ఉసిగొల్పాలని చూస్తే ఉరికించి కొడతామన్నారు.

**హద్దు మీరితే ఫలితం చూస్తారు..**

పదేళ్లలో కేసీఆర్ జర్నలిస్టులను, ఎస్సీలను అవమానించారని విమర్శించారు. నేను మర్యాదగా ఉంటున్నా. కేసీఆర్ మీ పిల్లలకు చెప్పు. నాకు చికాకు వచ్చి ఒక్కమాట చెబితే మా పిల్లలంతా వారిని బట్టలిప్పి కొడతారు. హద్దు దాటినా, మాట జారినా దాని ఫలితం ఎలా ఉంటుందో అనుభవిస్తారు. నేను ఉన్నంతకాలం నిటారుగా, నికార్సుగా ఉంటా. ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోను. జైలుకు పోతే బెయిల్ వస్తదని అనుకుంటే చట్టాలను సవరిస్తాం. ఆడపిల్లల ఫ్లాట్ ఫామ్‌లో దారుణమైన బూతులుంటున్నాయి. వీటిని క్షమించే ప్రసక్తే లేదు. భవిష్యత్తు తరాలకు ఈ భాష ఒంటబట్టకుండా ఇక్కడే పాతరేస్తాం. తప్పులుంటే తమ ప్రభుత్వం సరిదిద్దుకునేందుకు సిద్ధంగా ఉందంటూ సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. చివరగా మీడియా మిత్రులు, సంఘ నాయకులు జర్నలిస్టుల లిస్ట్ ఇవ్వాలని కోరారు. అసలైన విలేకరుల గుర్తింపు ఏదో నిర్ణయించాలన్నారు. త్వరలోనే జర్నలిస్టు సంఘాలతో చర్చలు జరిపి కొత్త చట్టం తీసుకొస్తామన్నారు.

# డీలిమిటేషన్‌పై దుష్ప్రచారం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



డీలిమిటేషన్ చేస్తే సీట్లు తగ్గుతాయనేది ప్రతిపక్షాల దుష్ప్రచారం మాత్రమే అని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షు డు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. పునర్విభజనకు సంబంధించి 2009లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి విధానాలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని వెల్లడించా రు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై కొత్త విధానమే రాలేదని స్పష్టత ఇ చ్చారు. శనివారం రైల్వే ఎంజీ అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి కిషన్ రెడ్డి బేగంపేట్ రైల్వే స్టేషన్ అభివృదిధ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ త్రిభాషా పాలసీ అనేది కొత్తదేమీ కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటీ నుంచి ఈ విధానం కొనసాగుతుందని తెలిపారు. నచ్చిన భాషలో చదువుకోవచ్చునని, దేశంలో ఎక్కడా హిందీ భాషను బలవంతంగా రుద్దడం లేదని వివరించారు. తమిళనాడులో త్రిభాషా వివాదం రగులుకోవడం,

**స్టాలిన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారు..**

రాష్ట్ర బడ్జెట్ లోగో నుంచి రూపాయి చిహ్నాన్ని స్టాలిన్ ప్రభుత్వం తొలగించిన అంశం దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారిన నేపథ్యంలో కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతర దేశాల్లో కూడా మాతృభాషలోనే మాట్లాడుతారని అన్నారు. డీఎంకే ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని, దేశంలో నూతన విద్యా విధానం వచ్చాక మాతృభాషకు ప్రోత్సాహం ఇచ్చామని వివరించారు. అయితే తమిళనాడులో ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున ప్రజలను రెచ్చ కొట్టి అధికారం చేపట్టడం కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగున్నర సంవత్సరాలలో తమిళ భాష అభివృద్ధికి స్టాలిన్ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలోని అన్ని ప్రాంతీయ భాషల్లోని సినిమాలు దేశ వ్యాప్తంగా మంచి ఫలితాలు అందిస్తున్నాయని తెలిపారు. నియోజకవర్గ పునర్విభజనపై కొత్త నియమాలు రాలేదని, ఇంకా జనగణన జరగలేదని తెలిపారు. ఈ అంశంపై ఏబిసిడిలు తెలియని సీఎం రేవంత్ యుద్ధం చేసామని అంటున్నారని ఎద్దేవా చేశారు. దక్షిణ భారత ప్రజలు చైతన్యవంతులై అక్షరాస్యత పెరిగిందని, మీ పిచ్చి మాటలు నమ్మరని అన్నారు. రాజకీయ దురుద్దేశంతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే నమ్మరని కిషన్ రెడ్డి తెలిపారు.

**పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశం..**

శాసనసభలో అనుసరించాల్సిన వ్యూహాలపై బీజేపీ ఎంఎల్ఎలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎంఎల్ఎలతో కిషన్‌రెడ్డి శనివారం సమావేశమయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా గళమెత్తాలని సూచించారు. సభలో మాట్లాడే సమయంలో ఉపయోగించే భాష విషయంలో నిబంధనలకు విరుద్ధంగా కాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. మాట్లాడాలనుకునే అంశాన్ని ముందుగానే నిర్ణయించుకొని ఎవరు ఏ అంశంపై మాట్లాడాలో ప్రణాళిక చేసుకొని అసెంబ్లీలో మాట్లాడే విధంగా సన్నద్ధం కావాలని కిషన్ రెడ్డి సూచించారు.

**పూర్తికావస్తున్న బేగంపేట రైల్వే స్టేషన్ ఆధునీకరణ**

ఆమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా చేపట్టిన బేగంపేట్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు 90 శాతం పూర్తయ్యాయని, త్వరలోనే జాతికి అంకితం చేయనున్నామని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన బేగంపేట రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా కొనసాగుతున్న మొదటి దశ ఆధునీకరణ పనులను పరిశీలించారు. కేంద్ర మంత్రితో పాటు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, కింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్, ఇతర సీనియర్ రైల్వే అధికారులు పాల్గొన్నారు. కొత్త స్టేషన్ భవనం, ముఖద్వారం, ఫ్లాట్‌ఫామ్ ఉపరితల ఎత్తు పెంపు , 12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎస్కలేటర్లు, లిఫ్టులు, బుకింగ్ కౌంటర్లు, సైనేజీలు, వెయిటింగ్ హాల్ తదితర పనులు పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లో మీడియాను ఉద్దేశించి కిషన్ రెడ్డి ప్రసంగించారు.

# లేడీస్ ఐపీఎల్–3 విజేత ముంబయి

విశాలభారతి, స్పోర్ట్స్ బ్యూరో:



మహిళల ఐపీఎల్ విజేతగా ముంబయి నిలిచింది. ఢిల్లీతో జరిగిన ఉత్కంఠభరితమైన ఫైనల్ మ్యాచ్‌లో 8 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. రెండోసారి టైటిల్‌ను సొంతం చేసుకుంది. 150 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ జట్టు 9 వికెట్ల నష్టానికి 141 పరుగులకు పరిమితమైంది. రోడ్రిగ్స్ (30), మరిజేన్ కాప్ (40) మినహా పెద్దగా ఎవరూ రాణించలేదు. ముంబయి బౌలర్లలో బ్రంట్ 3 వికెట్లు పడగొట్టగా.. అమీలియా కెర్ 2, ఇస్మాయిల్, మ్యాథ్యూస్, ఇషాక్యూ తలో వికెట్ తీశారు. దీంతో డబ్ల్యూపీఎల్ చరిత్రలో వరుసగా మూడోసారి ఫైనల్‌కు వెళ్లి ఒక్కసారి కూడా విజయం సాధించని జట్టుగా ఢిల్లీ నిలిచింది.మొదట టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబయి నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. హర్మన్‌ప్రీత్ కౌర్ (66; 44 బంతుల్లో 9×4, 2×6) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. నాట్ సీవర్ (30) ఫర్వాలేదనిపించింది. కమలిని (10), అమన్‌జోత్ కౌర్ (14*), సంస్కృతి గుప్తా (8*) పరుగులు చేశారు. అమేలియా కెర్ (2), సజీవన్ సజన (0) నిరాశపర్చారు. దిల్లీ బౌలర్లలో మరిజేన్ కాప్ 2, జెస్ జోనాస్సెన్ 2, చరణి 2, అన్నాబెల్ సదర్లాండ్ ఒక వికెట్ పడగొట్టారు. లక్ష్య ఛేదనకు దిగిన ఢిల్లీకి ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. మూడు ఓవర్లలోపే ఓపెనర్లు మెగ్ లాన్నింగ్ (13), షెఫాలీ వర్మ (4) పెవిలియన్‌కు చేరారు. బ్రంట్ బౌలింగ్‌లో లాన్నింగ్ బౌల్డ్ కాగా.. ఇస్మాయిల్ వేసిన మూడో ఓవర్ చివరి బంతికి వర్మ వికెట్ల ముందు దొరికిపోయింది.జోనాసేన్ (13) ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేసినప్పటికీ.. అమీలియా కెర్ బౌలింగ్‌లో భాటియాకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. క్రీజులో నిలదొక్కుకొని ఆడుతున్న రోడ్రిగ్స్ కూడా జట్టు స్కోరు 66 పరుగుల వద్ద కెర్ బౌలింగ్‌లోనే కాట్ అండ్ బౌల్డ్‌గా పెవిలియన్‌కు చేరింది. దీంతో జట్టు ఒక్కసారిగా కష్టాల్లో పడింది. చివర్లో మరిజేన్ కాప్ (40), నికి ప్రసాద్ (25*) జట్టును విజయతీరాలకు చేర్చేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది.

# టెండర్లలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు

- కర్ణాటక ప్రభుత్వం తాజా నిర్ణయం
- ఇది రాజ్యాంగంపై దాడి
- త్వరలోనే దీనిపై కోర్టుకెళతామన్న బీజేపీ
- రాహుల్ కుట్రలో భాగమే: రవిశంకర్ ప్రసాద్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కర్ణాటక ప్రభుత్వం ఇకపై టెండర్లలో 4 శాతం కాంట్రాక్టులు ముస్లింలకు ఇవ్వాలని నిర్ణయించింది. దీనిపై ప్రతిపక్ష బీజేపీ తీవ్రంగా మండిపడింది. కర్ణాటక ట్రాన్స్‌పరెన్సీ ఇన్ పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ (కేటీపీపీ) యాక్ట్ సవరణలను ప్రతిపాదిస్తూ సిద్దరామయ్య కేబినెట్ శనివారం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రూ.1 కోటి లోపు ఉండే కాంట్రక్టు వర్కుల్లో 4 శాతం ముస్లింలకు కేటాయించాలని నిర్ణయించారు. దీనిపై ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపు రాజకీయాల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకుందని బీజేపీ ఆరోపించింది. సిద్దరామయ్య కేబినెట్ తీసుకున్న నిర్ణయంలో రాహుల్ గాంధీ ప్రభావం ఉందని ఆరోపించింది. ఇది మత మార్పిడులను ప్రోత్సహించే చర్యగా బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య అభివర్ణించారు. ప్రభుత్వం తమకు ఉన్న అధికారాలను ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. ప్రభుత్వ నిధులను ఇలా ఉపయోగించడం నేరమని సూర్య అన్నారు. మన ఆర్థిక వనరులను రాజకీయ లబ్దికోసం వాడుకోవడం భావ్యం కాదని అన్నారు. ఇది రాజ్యాంగ వ్యతిరేకమని బీజేపీ వ్యాఖ్యానించింది. ఉద్యోగాల్లోనే కాకుండా ఇతర రంగాల్లో కూడా రిజర్వేషన్లను పొడిగించాలని కాంగ్రెస్ చేస్తున్న ప్రయత్నంలో భాగమే ఇదని రవిశంకర్ అన్నారు. ఇదొక్కటేనా.. రైల్వే టికెట్ల రిజర్వేషన్లలో కూడా ముస్లింలకు కోటా ఉందా అని రవిశంకర్ ప్రశ్నించారు. మార్చి 7న కర్ణాటక రాష్ట్ర బడ్జెట్‌ను సమర్పించే సమయంలో పలు ప్రభుత్వ శాఖలు, ఏజెన్సీలు, సంస్థల కింద ఉన్న అన్ని ప్రజా పనుల కాంట్రాక్టుల్లో 4 శాతం.. కేటగిరీ 2బీ కింద ముస్లింలకు కేటాయించాలని నిర్ణయించారు.

విశాల భారతి Real Talk
రియల్ టాక్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
3
ఆదివారం, 02.03.2025 హైదరాబాద్

ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయింది. భూములను పరిరక్షించాల్సిన అధికారులు అక్రమాలకు బాసట నిలుస్తుండటంతో విలువైన ప్రభుత్వ ఆస్తులన్నీ అన్యాక్రాంతమైతున్నాయి. పరిరక్షణపై పెద్ద ఎత్తున చర్చలు సాగుతున్న తరుణంలో... ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ వెంచర్లలో కలుపుకొని యథేచ్ఛగా హాట్ కేకుల్లా విక్రయిస్తున్నారు. ఇదే ఇప్పుడు ప్రభుత్వ భూముల పాలిట శాపంగా మారుతుంది. ప్రైవేటు వెంచర్ల సమీపంలో ఉండే భూములను లే అవుట్లుగా చేసి అమ్ముకోవడంతో గ్రామ స్థాయిలో ప్రభుత్వ భూముల భవిత ప్రశ్నార్థకమైతుంది.




# ప్రభుత్వ భూములకు రక్షణేది ?

**ప్రైవేటు సర్వే నెంబర్లతో ప్రభుత్వ భూముల క్రయవిక్రయాలు**

**యథేచ్ఛగా సాగుతున్న అక్రమ దందా**

**అనుమతులు లేకున్నా ప్రైవేటు సర్వే నెంబర్లను చూపుతూ క్రయవిక్రయాలు**

**సిటీ శివారుల్లో వెలుగులోకి వస్తున్న రియల్ మోసాలు**

**అయినా చోద్యం చూస్తున్న ప్రభుత్వ యంత్రాంగం**




## కదలని హెచ్ఎండీఏ యంత్రాంగం...

**అయితే ఆ సంస్థకు సంబంధించిన కరపత్రాల్లో హెచ్ఎండీఏ, రేరా అనుమతులు లేకున్నా కూడా ఆయా సంస్థల లోగోలను ముద్రించి ప్లాట్లను విక్రయిస్తున్నా సంబంధిత శాఖల నుంచి స్పందన లేకపోవడం, ఈ వ్యవహారాలపై సమీక్షించాల్సిన పంచాయతీరాజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం, కనీసం స్థానికంగా ఉండే సెక్రటరీ ఉన్నతాధికారుల దృష్టికి ఈ వ్యవహారాన్ని తీసుకోకపోవడంతో... అసలు విషయం జనాలు తెలియడం లేదు. దీంతో అందమైన కరపత్రాలు, ఆకట్టుకునేలా మార్కెటింగ్ జిమ్మిక్కులను చూసి జనాలు ప్లాట్లను కొనుగోలు చేసి మోసపోతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోపాలిటన్ సంస్థ పరిధి 11 జిల్లాలకు పెరిగిన నేపథ్యంలో... ఇలాంటి బాగోతాలు మరిన్ని జరిగేందుకు అవకాశం ఉందని పలువురు రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.**

విశాలభారతి, హైదరాబాద్ :

కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములపై కన్నేసిన రియల్టర్లు... ఇప్పుడు వాటిని ప్రైవేటు వ్యక్తులకు అమ్మేస్తున్నారు. ఈ వ్యవహారంలో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారులను భాగస్వాములను చేస్తూ ప్రసాదం పంచినట్లుగా వాటాలు పంచుతున్నారు. దీంతో కొందరు అక్రమాలకు తెగించిన రియల్టర్ల కారణంగా గ్రామాల పరిధిలో భూములకు రక్షణ లేకుండా పోతుంది. అయితే సంబంధిత అధికారులు భూములను పర్యవేక్షించాల్సి పోయి... రియల్టర్లకు కొమ్ము కాస్తుండటమే ఇరువురికి గల్లా పెట్టె నింపే సాధనంలా ప్రభుత్వ భూములు మారుతున్నాయి. ప్రభుత్వ భూములు ఉన్న సర్వే నెంబర్లను డాక్యుమెంట్లపై చూపకుండా, డెవలప్ చేసిన ప్రైవేటు భూముల సర్వేలను రిజిస్ట్రేషన్ దస్త్రాల్లో చూపుతూ... ప్రభుత్వ భూములను కట్టబెట్టేస్తున్నారు. ఈ విషయం తెలుసుకునే వీల్లేకపోవడంతో కొనుగోలు చేసిన ఎంతో మంది అమాయకులు విషయం తెలిసి నిండా మునిగిపోతున్నారు.

ప్రభుత్వ భూములు... పట్టా సర్వే నెంబర్లు

ధరణి అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ భూముల వివరాలను నిషేధిత జాబితాలో చూపుతూ, వాటిని రిజిస్ట్రేషన్లకు వీల్లేకుండా నియంత్రించగలిగింది. కానీ కొండలు, గుట్టలు, చెరువులు, వాగుల సమీపంలో మండల కేంద్రాలకు సుదూరంగా ఉండే గ్రామాల్లో నిర్మించే లే అవుట్లలో ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి చేరుతున్నాయి. ఇలా గడిచిన కొంతకాలంగా అక్రమార్కులు చేతివాటం ప్రదర్శిస్తూ ప్రభుత్వ భూములను కాజేస్తూనే ఉన్నారు. దీనికి ప్రభుత్వ భూములను చూపి, పట్టా సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులు జేబులు నింపుకొంటున్నారు. అయితే గుట్టుగా సాగే ఈ వ్యవహారంతో అప్పటికప్పుడు కొనుగోలుదారులకు వచ్చే నష్టమేమి లేకపోయినా... భవిష్యత్తులో వచ్చే భూ సమస్యల వస్తే... పైసా పైసా కూడబెట్టి కొనుగోలు చేసిన ప్లాట్లు చేతికి రాకుండా పోయే ప్రమాదం ఉంది. ప్రస్తుతం ఇదే తరహా వ్యాపారం సాగుతుండగా... అమాయకులైన కొందరు కొనుగోలుదారులు కలర్ ఫుల్ కరపత్రాలను చూసి నిండా మునిగిపోతున్నారు. ఇలాంటి సందర్భంలో కొనుగోలుదారులే అప్రమత్తంగా ఉండి భూ లావాదేవీల విషయంలో జాగ్రత్తగా ఉండకపోతే కోరి కోరి కొత్త తలనొప్పి తెచ్చుకున్నట్లే అవుతుంది.

**చెరబడుతున్న భూములు...**

సొంత లే అవుట్లలోని ప్రైవేటు భూముల్లోని సర్వే నెంబర్లను చూపుతూ... ప్రభుత్వ భూములను ప్లాట్లుగా డెవలప్ చేసి జనాలకు బహాణీల్లో విక్రయిస్తున్నారనే దానికి యాదాద్రి భువనగిరి జిల్లాలోని



చౌటుప్పల్ మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉండే తూప్రాన్ పేట్ వద్ద విజయ్స్ జేబీ ఇన్ ఫ్రా అనే సంస్థ డెవలప్ చేసిన టెర్రా గ్రీన్ హిల్స్ ప్రాజెక్టు నిదర్శనంగా నిలుస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. సర్వే నంబర్లు 17, 18లో ఉండే దాదాపు 12 ఎకరాల భూములో పలువురికి లావాణి పట్టాలు ఉన్నాయి. ఈ భూములపై కన్నేసి సదరు సంస్థ... ఈ సర్వే నెంబర్లను లే అవుట్ మ్యాపులలో చూపకుండా ప్రైవేటు భూముల సర్వే నెంబర్లతో, ప్రభుత్వ భూములను జనాలకు కట్టబెడుతుందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో స్థానిక రెవెన్యూ, పంచాయతీ అధికారులు తీరు కూడా పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ సంస్థ దాదాపు రెండు వందల ఎకరాల విస్తీర్ణంలో భూములను విక్రయించేందుకు సిద్ధం కాగా... ఇందులో 1025 ఎకరాల వరకు ప్రభుత్వ భూములే ఉన్నాయని సమాచారం. అయితే మిగిలిన భూములను కూడా పట్టాదారులతో అగ్రి మెంట్లు చేసుకున్నామని ప్లాట్లు కొనుగోలు చేసేవారికి చెబుతున్నా... ఇప్పటికే కొంతమంది రైతులు తామెవరికీ భూములను విక్రయించలేదని బయటకు వస్తుండటంతో అసలు వివాదానికి కారణమైంది. నిజానికి ప్రభుత్వ భూముల సర్వే నెంబర్లు డాక్యుమెంట్లలో ఎక్కడా కనిపించకుండా, కేవలం ప్రైవేటు సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసి, ప్రభుత్వ భూములను ప్లాట్లుగా కట్టబెట్టడంతోనే ఇక్కడ అధికారులు కూడా ఏమి చేయలేకపోతున్నారు. అయితే ఈ విషయంపై క్షేత్రస్థాయి అధికారులకు సమాచారం ఉన్నా... అక్రమంగా ప్రభుత్వ భూములపై జరుగుతున్న లావాదేవీల వైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**కొనుగోలు చేస్తే కొత్త చిక్కులే...**

కలర్ ఫుల్ లేఅవుట్ కాపీలను చూపుతూ అమాయకులను బుట్టవేసుకుంటున్న ఇలాంటి సంస్థ డెవలప్ చేసిన వెంచర్లలో ప్లాట్లను కొనుగోలు చేస్తే కొత్త చిక్కుల్లో పడినట్లే అవుతుంది. వెంచర్ బ్రోచర్లపై ఈ సర్వే నెంబర్లను చూపకుండా... ఇతర సర్వే నెంబర్లను చూపుతున్నా మాయ చేస్తున్నారు. అదేవిధంగా తమకు అన్ని అనుమతులు ఉన్నాయంటూ అనధికారికంగా హెచ్ఎండీఏ, రేరా లోగోలను తమ బ్రోచర్లపై ముద్రించి జనాలను మోసం చేస్తున్నారు. ఇలాంటి సూక్ష్మమైన విషయాలను తెలుసుకోలేని కొందరు అమాయకులు ఆయా ప్లాట్లలో సంపాదించిన మొత్తాన్ని పెట్టి తీవ్రంగా నష్టపోతున్నారు. లేఅవుట్ కు అధికారికంగా అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయంపై స్పష్టత లేకుండానే.. కొనుగోలుదారులను బుట్టలో వేసుకోగా, ఇలా ప్రభుత్వ భూముల్లో వెంచర్లను ఏర్పాటు చేసి విక్రయించడంతో కొనుగోలు చేసిన వారంతా కోర్టుల చుట్టు తిరగాల్సిన పరిస్థితి వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గతంలో హెచ్ఎండీఏకు ఇదే వెంచర్‌పై ఫిర్యాదులు అందగా... ఈ లే అవుట్‌ను నిషేధిత జాబితాలో చేర్చి చర్యలు తీసుకున్నారు. కానీ తాజాగా 200 ఎకరాల పేరిట ఈ సంస్థ మళ్లీ క్రయవిక్రయాలు జరపడం వెనుక అధికారుల ప్రోత్సాహమే కారణమని, వారి అండదండలతోనే భూములను విక్రయిస్తున్నారని, ఇదే ప్రభుత్వ భూముల పాలిట శాపంగా మారిందని జనాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని ప్లాట్లకు అడ్వాన్సులు చెల్లించిన కొనుగోలుదారులు అనుమతుల విషయం తెలుసుకుని వెనుకడుగు వేస్తున్నారు. డబ్బు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా... విక్రయదారుల స్పందించడ లేదని తెలిసింది. ఈ వెంచర్‌లో కొనుగోలు చేసిన వారికి ఎలాంటి నష్టం లేకుండా క్రయవిక్రయాలు జరగకుండా చర్యలు తీసుకోకపోవడంతో... జనాలు వస్తూనే ఉన్నారు. ఇదే ఆ సంస్థకు కాసులు కురిపిస్తుందనే విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, హెచ్ఎండీఏ అధికారులు స్పందించి సంబంధిత వెంచర్‌పై దృష్టి పెట్టాలని జనాలు కోరుతున్నారు. అయితే ఫిర్యాదులు అందితే గానీ తాము చర్యలు తీసుకోలేమని చెబుతుండగా... తక్కువ ధర పేరిట నమ్మి మోసపోతున్న వారు అధికారుల చుట్టూ తిరిగేందుకు ధైర్యం చేయడం లేదు. ఇదే ఆ సంస్థకు కలిసి వస్తుండటంతో.. స్థానికంగా ఉండే మండల పంచాతీయ, రెవెన్యూ అధికారులను కాసులు కురిపిస్తుందనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఈ భూమిలోని లావాణి పట్టాదారులకు నోటీసులు జారీ చేయకుండా... ప్రభుత్వ సర్వే నెంబర్లను దాచి పెట్టి క్రయవిక్రయాలు జరుపుతున్న రియల్ ఎస్టేట్ సంస్థపై చర్యలు తీసుకోకపోతే... అనతి కాలంలోనే చుట్టు పక్కల ఉండే ప్రభుత్వ భూములన్నీ కూడా ఆ సంస్థ చెరబట్టేలా ఉంది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
26.10.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


# బీజేపీలో అసమర్థులు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:ఓవైసీ బ్రదర్స్ పైన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర విమర్శలు చేశారు. పవిత్రమైన రంజాన్ మాసాన హిందువులపై ఓవైసీ సోదరులు విషం కక్కుతున్నారని ఫైరయ్యారు. ఓవైసీ ఓ మెంటల్ గాడు అంటూ ఓ రేంజ్ లో విరుచుకపడ్డారు. సొంత పార్టీ నేతలపై కూడా రాజాసింగ్ మరోసారి రెచ్చిపోయారు. 'కొంతమంది ఫాల్తూ గాళ్లు మా పార్టీ నుంచి వెళ్లిపోతే తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుంది. అప్పడు రాష్ట్రం నుంచి పారిపోయే మొదటి వ్యక్తి ఓవైసీనే. అసదుద్దీన్ ఒవైసీకి మెంటల్ వచ్చింది.. ఆయనకు ట్రీట్మెంట్ ఇప్పించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నా' అని రాజాసింగ్ ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో కమలం పార్టీ అధికారంలోకి రాగానే ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ దేశం వదిలిపోయేలా చేస్తామని ఎమ్మెల్యే రాజా సింగ్ వార్నింగ్ ఇచ్చారు. లేదా తాను బీజేపీలో జాయిన్ అవుతానని అసదుద్దీన్ ఒవైసీ తమ నేతల కాళ్లు పట్టుకుంటారని ఎద్దేవా చేశారు. అప్పడు మేం వదిలేస్తామని చెప్పకొచ్చారు. పవిత్రమైన రంజాన్ పండగ సందర్బంగా ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ లేనిపోని కామెంట్స్ చేస్తున్నారని రాజాసింగ్ ఫైరయ్యారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం తరహాలో తెలంగాణ రాష్ట్రంలో కూడా జమ్మికి నమాజ్ చేస్తే బాగుంటుంది అన్న యోగి ఆదిత్యనాథ్ మాటలకు అసదుద్దీన్ ఓవైసీకి రాజాసింగ్ కౌంటర్ ఇచ్చారు.



## ట్రంప్ దురహంకారానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

**సూర్యాపేట,విశాలభారతి:**

అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దురహంకారానికి వ్యతిరేకంగా, మన దేశ విదేశాంగ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్ ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నల్గొండ నాగయ్య, డి. రవి పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో పి వై ఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అమెరికా అధ్యక్షుడు దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతీయ విద్యార్థుల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని, మన దేశ విదేశాంగ విధానానికి వ్యతిరేకంగా ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాలు ఎన్నడూ అవలంబించని విధానాలను నేడు ట్రంప్ భారతీయ వ్యతిరేక విధానాల అవలంబిస్తుంది భారతీయ విద్యార్థి యువకులను ఇబ్బందులు కూడా చేస్తున్నారని అన్నారు. ఇకనైనా ట్రంప్ విధానాలు మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ రాష్ట్ర నాయకులు బండి రవి, జిల్లా ఉపాధ్యక్షులు వీరబోయిన రమేష్, నాయకులు దూదిపాల ప్రవీణ్, రాజు, రమేష్, సైదులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలి

- తాళ్లఖమ్మంపహడ్ విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేసిన మిర్యాల జానకి రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి:**



విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి తల్లిదండ్రులకు, సొంత గ్రామానికి, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తాళ్లఖమ్మంపహడ్ గ్రామానికి చెందిన యువ నాయకులు మిర్యాల జానకి రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట మండలంలోని తాళ్లఖమ్మంపహడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు జానకి రెడ్డి సొంత ఖర్చులతో పెన్నులు, ప్యాడ్లు, ఉచితంగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్బంగా మిర్యాల జానకి రెడ్డి మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు తమ సత్తా చాటాలని అన్నారు. విద్యా రంగంలో విద్యార్థులను ప్రోత్సహించాలనే సంకల్పంతో 2017 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పరీక్ష సామాగ్రి ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా పదవ తరగతిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా 3,000 నగదు, స్మార్ట్ వాచ్, ద్వితీయ బహుమతిగా 2 వేల నగదు, స్మార్ట్ వాచ్ అందజేస్తున్నట్లు వెల్లడించారు. 10 వ తరగతి విద్యార్థులు పరీక్షలు వ్రాసే సమయంలో ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జానకి రాములు, పాముల విజయ్, గుడిపూడి రాము, లక్ష్మణ్ లింగారెడ్డి, ఉపాధ్యాయులు ఆడేం, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ నిరవధిక నిరసన దీక్షలు ప్రారంభం

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎడవెల్లి అరుణ్ మాదిగ

**నేరేడుచర్ల విశాలభారతి:**

మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ సీనియర్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇంజమూరి మల్లయ్య మాదిగ,ఎంఎస్పి జిల్లా నాయకులు ఎడవెల్లి చంద్రయ్య మాదిగలు పూలమాల లేసి, దీక్షలు ప్రారంభించారు. మల్లయ్య మాదిగ మాట్లాడుతూ ఎస్సి, ఎ,బి,సి,డి వర్గీకరణ చట్టబద్ధత అయ్యేంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నియమకాలు చేయకూడదని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డప్పు కళామండలి అధ్యక్షులు దొరపల్లి వెంకటేశ్వర్లు,ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు ఇంజబురి పున్నయ్య, మాదిగ ఎమ్మార్పీఎస్ టౌను ఉపాధ్యక్షులు ఇంజమూరు వెంకన్న మాదిగ,ఎమ్మార్పీఎస్ టౌన్ కార్యదర్శి శంకర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మాజీ మండలాధ్యక్షులు వడ్లమూడి ఉపేందర్ మాదిగ,గిరిజన గ్రామ శాఖ అధ్యక్షులు మిడతపల్లి శ్రీను మాదిగ,చిల్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఇరువు రవి మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాతాకీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కృతజ్ఞత సభను విజయవంతం చేయాలి

- యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్

**శాలిగౌరారం, విశాలభారతి:**



తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ బీసీ కులాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోటే సాధ్యం అవుతుందని తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపినాథ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వేముల గోపీనాథ్ శాలిగౌరారం మండల కేంద్రంలో మాట్లాడుతూ ఈ నెల16న తుంగతుర్తి లో వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు నిర్వహించే కాంగ్రెస్ కృతజ్ఞత సభను విజయవంతం చేయాలన్నారు. దశాబ్ద కాలంగా ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ బిసి కుల గణాలను చేయడంలో గత ప్రభుత్వాలు విఫలం అయ్యాయని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రెండిటిని విజయవంతంగా అమలు చేసినందుకుగాను కృతజ్ఞత పూర్వకంగా ఎమ్మెల్యే మందుల సామేలు అధ్యక్షతన నిర్వహించే సభను విజయవంతం చేయాలన్నారు. అసెంబ్లీలో స్పీకర్ పై అగ్రవర్ణ ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని పూర్తిగా ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్పీకర్ పై ఏకవచనంగా సంబోధించిన తీరు ను ప్రజలంతా ఖండిస్తున్నారని తెలిపారు.

## 64 మంది మావోయిస్టుల లొంగుబాటు

**తరువాయి భాగం**

సమావేశంలో ఐజీ మాట్లాడారు. లొంగిపోయిన వారిలో ఏరియా కమిటీ సభ్యులు(ఏసీఎం)11, విప్లవాత్మక ప్రజా కమిటీ సభ్యులు(ఆర్పీసీఎం)9, ఆర్పీసీ మిలీషియా సభ్యులు 19, దండకారణ్య ఆదివాసీ కిసాన్ మజ్దూర్ సంఘటన్(డీఏకేఎంఎస్)11, చైతన్య నాట్య మండలి(సీఎన్ఎం)6, విప్లవాత్మక ప్రజా కమిటీ గ్రామ రక్షక దళం(ఆర్పీసీజీఆర్డీ) 8మంది ఉన్నట్లు పేర్కొన్నారు. వీరంతా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపుర్, సుక్మా జిల్లాలకు చెందినవారని తెలిపారు. వీరికి ఒక్కొక్కరికి రూ.25 వేల నగదును ఐజీ అందజేశారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 122 మంది లొంగిపోవటమే ఇందుకు నిదర్శనమన్నారు.

కేంద్ర కమిటీలో తెలంగాణ వారే అధికం

ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో పనిచేస్తున్న 19 మందిలో 11 మంది తెలంగాణ ప్రాంతానికి చెందినవారే ఉన్నారని ఐజీ వెల్లడించారు. వీరందరిని లొంగిపోవాలని కోరుతున్నామని, అందుకోసం వారి కుటుంబసభ్యులతో మాట్లాడుతున్నామని చెప్పారు. వీరితోపాటు సుమారు మరో 90 మంది తెలంగాణ ప్రాంతానికి చెందిన మావోయిస్టులు వివిధ రాష్ట్రాల్లో పార్టీ కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు గుర్తించామన్నారు. సమావేశంలో ఎస్పీ రోహిత్‌రాజు, భద్రాచలం ఏఎస్పీ విక్రంసింగ్, సీఆర్పీఎఫ్ డీఐజీ రితేష్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.



## రాచకాలువ త్వరగా సర్వే పూర్తి చేయాలి

- అధికారులను కోరిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి
- హయత్ నగర్ మండల ఎమ్మార్వో,ఇరిగేషన్,
- రెవెన్యూ శాఖ అధికారులతో సమావేశం

**పెద్ద అంబర్పేట్,విశాలభారతి:**

రాచ కాలువ సర్వే చేయాలని శనివారం ఎల్బీనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి తన కార్యాలయంలో హయత్నగర్ మండల ఎమ్మార్వో, ఇరిగేషన్ మరియు రెవిన్యూ శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు జరిగిందని తెలిపారు. సానుకూలంగా స్పందించిన అధికారులు వారం రోజుల్లో సర్వే పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాచకాలువ ఎంతో ప్రాచీన నేపథ్యం ఉన్న కాలువ, నిజం కాలంలో తుర్కయంజాల్ మసాబ్ చెరువు నుండి హయత్ నగర్ కుమ్మరి కుంట వరకు రైతుల పొలాలకు నీరు ఇవ్వడానికి నిర్మించిందని తెలిపారు. ఈ కాల్వ తుర్కయాంజల్, ఇంజాపూర్ , సాహెబ్ నగర్ కలాన్, హయత్ నగర్ గ్రామాల మీదుగా ప్రవహిస్తూ ఉండేదని అన్నారు. ఇట్టి రాచ కాలువ సాహెబ్ నగర్ కలాన్ మరియు హయత్ నగర్ లోని పలుచోట్ల కబ్జాకి గురవుతుంది, ఈ రాచ కాలువ పక్కన నేడు పెద్దపెద్ద బహుళ అంతస్తులు గ్రామపంచాయతీ వెంచర్లు వెలిసి కొన్నిచోట్ల రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ కాలువను తమ వెంచర్లు కలుపుకున్నారని, 2020 21లో ఈ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు నీరు పోయే దారి లేక అనేక కాలనీలు ముంపుకు గురవుతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎంత పెద్ద వర్షం వచ్చినా రాచకలువ పక్కన ఉన్న కాలనీలు ముంపుకు గురి కాకుండా ఉండాలంటే వరద నీరు ఈ కాలువ గుండా ప్రవహించి చెరువులోకి చేరేలా చర్యలు తీసుకోవాలని ఈ కాలువ గుండా నీరు ప్రవహించి చెరువులోకి చేరాలి కావున ఇట్టి రాచ కాలువను సాహెబ్ నగర్ కలాన్ మరియు హయత్ నగర్ గ్రామాల్లో సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసి రాచ కాలువను పునరుద్ధరించలని భవిష్యత్తులో ఎంత పెద్ద వర్షం వచ్చినా వరద ముంపుకు గురి కాకుండా చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు, ఈ కార్యక్రమంలో హయత్ నగర్ మండలఎమ్మార్వో జానకి, ఇరిగేషన్ డి ఈ శుక్లజ, ఏఈ సతీష్, సర్వేయర్ జ్యోతి, పలు కాలనీవాసులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాయలసీమ లిఫ్ట్‌పై ఏపీకి ఎదురుదెబ్బ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి నీటిని తరలించడానికి ఉద్దేశించిన రాయలసీమ ఎత్తిపోతల పథకానికి కేంద్ర అటవీ శాఖ నిపుణుల మదింపు కమిటీ(ఎక్స్‌పర్ట్ అప్రైజల్ కమిటీ) అనుమతిని నిరాకరించింది. గతనెల 27న వివిధ ప్రాజెక్టుల అనుమతి కోసం జరిగిన ఈఏసీ సమావేశంలో ఈ ప్రాజెక్టుకు మళ్లీ అనుమతి కోసం విధివిధానాల (టర్మ్ అండ్ రిఫరెన్స్)ను జారీ చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టుకు ఎట్టి పరిస్థితుల్లోనూ పర్యావరణ అనుమతి ఇవ్వరాదని కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖకు రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆ శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా లేఖలు రాశారు. నేరుగా కలిసి, ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. దీంతో.. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతిని నిరాకరిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందించారు. శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను అక్రమంగా తరలించడానికి చేపట్టిన ఈ పథకానికి పర్యావరణ అనుమతి నిరాకరించడం పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయమంటూ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ''ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం కృష్ణా జలాలపై ఏ ప్రాజెక్టును నిర్మించాలన్నా.. కృష్ణా నది యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) డీపీఆర్‌ను పరిశీలించాల్సి ఉంటుంది. కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) క్లియరెన్స్, టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ(టీఏసీ) సాంకేతిక అనుమతి, అపెక్స్ కౌన్సిల్ అనుమతి తప్పనిసరి. నీటి కేటాయింపులు లేకుండా ఏ విధంగా ప్రాజెక్టు నిర్మాణం చేపడతారు?'' అని ఆయన ప్రశ్నించారు. కృష్ణా జలాలపై విచారణ కీలక దశలో ఉన్న సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, అప్పటి నుంచి తెలంగాణ నీటి వాటాను కాపాడేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే రాయలసీమ ఎత్తిపోతలకు వ్యతిరేకంగా ఎన్జీటీలోనూ పోరాటం చేస్తున్నామని, కృష్ణా జలాల్లో న్యాయమైన వాటాను సాధించడానికి ట్రిబ్యునల్‌లో బలమైన వాదనలను వినిపిస్తున్నామని వివరించారు. తెలంగాణ వాదనతో అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదం చట్టం1956లోని సెక్షన్3 ప్రకారం రాష్ట్రాలవారీగా నీటి కేటాయింపులపై వాదనలు వినాలని ట్రిబ్యునల్ నిర్ణయం తీసుకుందని, ఇది కూడా పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయమని పేర్కొన్నారు. ''రాయలసీమ ఎత్తిపోతల పథకంపై కేంద్ర పర్యావరణ శాఖ మంత్రిని కలిశాం. వాస్తవాలను వివరించాం. ఎన్జీటీ ఉత్తర్వులను ఉల్లంఘించి, రాయలసీమ ఎత్తిపోతలను ఏపీ నిర్మిస్తోందనే విషయాన్ని స్పష్టంగా చెప్పడం వల్లే.. పర్యావరణ అనుమతి ఆగిపోయింది. రాయలసీమ ఎత్తిపోతలను అడ్డుకోకపోతే తెలంగాణలో సాగు, తాగు నీటికి ఇబ్బందులు తలెత్తేవి'' అని వ్యాఖ్యానించారు.

## బెట్టింగ్ యాప్స్‌పై యుద్ధం

**తరువాయి భాగం**

తీసుకోవాలని స్థానిక పోలీసులకు సజ్జనార్ సూచిస్తున్నారు. ఇటీవల ఏపీకి చెందిన యూట్యూబర్ లోకల్ బాయ్ నాని, రైడర్ భయ్యా సన్నీ యాదవ్‌పై కేసుల విషయంలో సజ్జనార్ కీలక పాత్ర పోషించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తాజాగా సజ్జనార్ బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్‌పై ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, యూట్యూబర్ హర్ష సాయికి సంబంధించిన ఓ వీడియోను షేర్ చేశారు. ఈ వీడియోలో హర్ష సాయి తన తప్పును సమర్థించుకుంటున్నారు.

**ఇలాంటి వాళ్లనా మీరు ఫాలో అయ్యేది..**

'నేను బెట్టింగ్ యాప్‌లను చాలా బాధ్యతగా ప్రమోట్ చేస్తున్నాను. నేను ప్రమోట్ చేయకపోతే వేరే వాళ్లు చేస్తారు కదా.. అయినా నాలాంటి వాళ్లు బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయడం తప్పు కాదు.. చేయకపోతే తప్పు' అంటూ హర్షసాయి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన వీడియో క్లిప్‌ను సజ్జనార్ షేర్ చేశారు. 'చేస్తున్నదే తప్పు, అదేదో సంఘ సేవ చేస్తున్నట్లు ఎంత గొప్పలు చెప్పకుంటున్నాడో చూడండి. తాను బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయకుంటే ఎవరో ఒకరు చేస్తారని ఈయన చేస్తున్నాడట. బుద్ధుందా అసలు! ఎంతో మంది అమాయకుల ప్రాణాలు ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బలైతుంటే కనీసం పశ్చాత్తాపం లేదు. వీళ్లకు డబ్బే ముఖ్యం, డబ్బే సర్వస్వం.. ఎవరు ఎక్కడ పోయినా, సమాజం, బంధాలు, బంధుత్వాలు చిన్నాభిన్నమైనా సంబంధం లేదు. ఈయనకు 100 కోట్ల నుంచి 500 కోట్ల వరకు ఆఫర్ చేశారట. అంతగనం డబ్బు ఎక్కడి నుంచి వస్తుందో ఆలోచించండి. మీ ఫాలోయింగ్ ని మార్కెట్ లో పెట్టి కోట్లకు కోట్లు సంపాదిస్తున్న ఇలాంటి వాళ్లనా.. మీరు ఫాలో అవుతోంది. వెంటనే ఈ బెట్టింగ్ ఇన్‌ఫ్లూయెన్సర్లను అన్‌ఫాలో చేయండి. వారి అకౌంట్లను రిపోర్ట్ కొట్టండి' అని రాసుకొచ్చారు. ఈ క్రమంలోనే కేంద్రం, తెలంగాణ, ఏపీ, సైబర్ పోలీసులకు వీడియోను ట్యాగ్ చేశారు.



ఈ ట్వీట్ వైరల్‌గా మారింది. వీసీ. సజ్జనార్ నెక్ట్స్ టార్గెట్ అతడేనా? అనే చర్చ మొదలైంది. దీంతో యూట్యూబర్ హర్ష సాయికి బిగ్ షాక్ తగిలేలా ఉంది.

**బెట్టింగ్ నివారణ ఉద్యమం**

బెట్టింగ్ నివారణ ఉద్యమంలో చేరండని సజ్జనార్ మరో ట్వీట్ లో పిలుపునిచ్చారు. బెట్టింగ్ యాప్‌లకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో వస్తున్న స్పందన బాగుందని తెలిపారు. 'బెట్టింగ్ అవగాహన వీడియోలను రూపొందించడానికి అనుమతి కోరుతూ చాలా మంది ఇన్‌ఫ్లూయెన్సర్లు నన్ను సంప్రదిస్తున్నారు. ఇది శుభ పరిణామం. ఎంతో మంది అమాయకుల ప్రాణాలు తీస్తోన్న బెట్టింగ్ మహమ్మారిని అరికట్టడానికి ఎవరి అనుమతి అవసరం లేదు. సమాజంలో మార్పు తీసుకురావాలనుకుంటే ఇలానే ముందుకు సాగండి. ఈ సందేశాన్ని విస్తృతంగా వ్యాప్తి చేయండి. మనమంతా కలిసి సోషల్ మీడియాలో బెట్టింగ్ ప్రమోషన్లకు వ్యతిరేకంగా పోరాడుదాం. అనేక మంది ప్రాణాలను కాపాడుదాం' అంటూ సందేశం ఇచ్చారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం,
26.10.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ రక్షణ ర్యాలీ

- డాక్టర్ పిడమర్తిరవి

విశాలభారతి,ఓయూ:

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ రక్షణ ర్యాలీ నిర్వహిస్తామని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాలలో జరిగిన బిఎస్ఎఫ్ 5వ రాష్ట్ర మహాసభ బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ అధ్యక్షతన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ న్యూసెమినార్ హాల్లో ఘనంగా నిర్వహించారు. సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పిడపర్తి రవి మాట్లాడుతూ భారతదేశంలో బిజెపి పాలనలో భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని భారత రాజ్యాంగ రక్షణ బాధ్యత ప్రతి భారతీయ పౌరునిపై ఉందని అన్నారు. కాన్సిరాం ఆశయాల కోసం ప్రతినిత్యం విద్యార్థులు అప్రమత్తంగా ఉండి ఆశే సాధన కోసం పనిచేయాలని అన్నారు.సిఎం రేవంత్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బహుజన కులాలకు రేవంత్ రెడ్డి పెద్దపీట వేసి వివిధ పదవులు కట్టబెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకురాలు కోటగిరి ఉషారాణి, బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాద వెంకట్, బిఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోలు రాములు, బిఎస్ఎఫ్ ఓయూ ఇన్చార్జి కల్వకుర్తి శ్రీశైలం,బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, హూమెన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు మాధవచారి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ నంద్రు నరసింహ విద్యార్థులు పాల్గొన్నారు.



# డిఎస్ సి ఆధ్వర్యంలో ఘనంగా కాన్షి రం జయంతి

విశాలభారతి,ఓయూ:

ఓయూ ఆధ్వర్యంలో శనివారం కాన్షీరం 91వ జయంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిఎస్ యూ రాష్ట్ర కన్వీనర్ కార్తిక్ మహారాజ్ మాట్లాడుతూ అంబేద్కర్ కి నిజమైన జ్ఞాన వారసుడు, బహుజన రాజ్యం కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. మాజీ ప్రధాన మాత్రులైన ఆటల్ బీహార్ వాజపేయి ,పీవీ నరసింహాలను తన చుట్టూ తిప్పుకున్న రాజనీతిజ్ఞుడు టూ ఫీట్ టూ వీల్ అనే నినాదం తో దేశవ్యాప్తంగా సైకిల్ యాత్రలు చేసి అంటరాని, బహుజనులకు రాజకీయ కోరికలను రగిలించిన కరణజన్ముడు మన్యవర్ కాన్షీరాం అన్నారు. మనకి అసలైన శత్రువులు అగ్రవర్ణాలు కాదని, మన జాతిలో ఉన్న దళారులే అని సమాజానికి నిర్మహోమాటంగా చెప్పిన వ్యక్తి కాన్షిరాం, పూలే ఆలోచన ,అంబేద్కర్ సిద్ధాంతం, కాన్షీరం పనివిధానంతో బీసీ,ఎస్సి ,ఎస్టీల రాజ్యం సాధ్యం అవుతుందన్నారు.ఈ కార్య్ర మంలో ఓయూ ఇన్చార్జి శివ మొగిలిపాక, నాయకులు శ్రీను ,సుభాష్, నరేష్, గణేష్, బన్నూ ,మల్లేష్, పాల్గొన్నారు.




# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

విశాలభారతి,భీమదేవరపల్లి :

మండలంలోని ముత్తారం గ్రామంలో రూ. 5 లక్షలతో చేపట్టనున్న సీసీ రహదారి నిర్మాణ పనులను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, ఊరడి జేపాల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేశారని తెలిపారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఊరడి యుగంధర్ రెడ్డి, దేవరాజు శంకర్, మ్యాక స్వామి, ఏనుగు సత్తిరెడ్డి, రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్
# ద్వారా ఆంగ్ల భాషపై పట్టు

- కృత్రిమ మేధ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) తో విద్యాబోధన ప్రారంభించిన ఎంఈఓ సునీతా రాణి



విశాలభారతి,భీమదేవరపల్లి :

మండలంలోని ముల్కనూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కృత్రిమ మేధ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ని శనివారం మండల విద్యాధికారి సునీతారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 3 నుండి 5 వ తరగతి విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు పెంపొందించుటకు ఏఐ దోహదపడుతుందని తెలిపారు. ఏఐ కోర్స్ ద్వారా విద్యార్థులకు బోధన చేసేందుకు వీలుగా కంప్యూటర్లు, అవసరమైన ఇంటర్నెట్, హెడ్ ఫోన్స్ సమకూర్చినట్లు తెలిపారు. తద్వారా విద్యార్థులు స్వయంగా భాషా సామర్థ్యాలు సాధన చేయడం ద్వారా ఆంగ్లభాషపై పట్టు సాధించవచ్చునని అన్నారు. అంతేకాకుండా తెలుగు భాష ద్వారా ఆంగ్లాన్ని నేర్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం రవి ప్రకాష్ రావు, పిఎస్ హెచ్ఎం మార్కండేయ అధ్యాపక బృందం కొమురయ్య, రాజ్యప్రభ, శ్రీదేవి రాధిక, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రాజు నాయక్, సిఆర్పి హిమసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ అసలు నీకేం తెలుసు..?



విశాలభారతి, నేషనల్ బ్యూరో:

శుక్రవారం ఏపీలోని పిఠాపురం వేదిక జరిగిన జనసేన 12వ ఆవిర్భావ సభలో పవన్ త్రిభాషా విధానం గురించి మాట్లాడారు. బహు భాషలే భారతదేశానికి మంచిది. తమిళనాడు సహా అన్ని రాష్ట్రాలకు ఒకే సిద్ధాంతం ఉండాలని స్పీచ్ ఇచ్చారు పవన్ కల్యాణ్. అయితే ఈ వ్యాఖ్యలు సంచలనానికి దారితీస్తున్నాయి. ఇప్పటికే ప్రకాశ్ రాజ్ లాంటి వారు ట్విట్టర్ లో కౌంటర్లు ఇచ్చారు. ఇప్పుడు ఏకంగా డీఎంకే పవన్ మాటల మీద కౌంటర్ ఎటాక్ స్టార్ట్ చేసింది.

# అంగట్లో అన్నీ ఉన్నాయి..కానీ..!

- అసౌకర్యాల నడుమ ముల్కనూర్ శనివారం అంగడి
- వారపు సంతల్లో కనీస సౌకర్యాలు కరువు
- నేలపైనే దుకాణాలు, కౌంటర్ కు 50 రూ.ల వసూలు
- వర్షం పడితే చిత్తడే, అంతా బురదమయం
- ఆదాయం వస్తున్నా అభివృద్ధిని పట్టించుకోని అధికారులు



విశాలభారతి,భీమదేవరపల్లి :

పేదల సూపర్‌బజార్లగా పేరొందిన వారపు సంతలు సమస్యల లోగిళ్లుగా మారాయి. వీటి ద్వారా రూ.లక్షల్లో ఆదాయం వస్తున్నా కనీస సౌకర్యాలకు నోచుకోవడం లేదు. తాగునీరు, మరుదొడ్లు, షెడ్లు, ఫ్లోరింగ్, సిమెంట్ బల్లల వంటి సదుపాయాలు కరువయ్యాయి. ఎండాకాలంలో నీడ కోసం, వర్షాకాలంలో వర్షం పడితే తడిసిపోకుండా చెట్ల కిందకు పరుగెత్తాల్సిందే.

**ఆదాయం ఫుల్.. సౌకర్యాలు నిల్**

మండలంలోని ముల్కనూర్ లో అతిపెద్ద సంత. ఈ సంతకు దశాబ్దాల చరిత్ర ఉంది. ప్రతి శనివారం జరిగే ఈ సంత ద్వారా రూ.లక్షల్లో ఆదాయం వస్తుంది. అన్ని వర్గాల వ్యాపారులు సంతకు చేరుకొని దుకాణాలు ఏర్పాటు చేసుకుంటారు. పశువులు, గొర్రెలు, కోళ్లు, చేపలు, కూరగాయలు, బట్టలు, మంచాలు, తలుపులు, ద్వారాలు వంటి వ్యాపారాలు నిర్వహిస్తారు. ఇక్కడ వారానికి లక్షల్లో వ్యాపార లావాదేవీలు జరుగుతాయి. ఏటా వేలం రూ.లక్షల్లో ఉంటుంది. ఇంత ఆదాయం వస్తున్నా అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదు. సంతలోని వాటర్ సమస్య, పశువులు తాగేందుకు నీరు ఉండడం లేదు. ఇప్పటికైనా అధికారులు ఈ సంతను అభివృద్ధి చేయాలని వ్యాపారులు కోరుతున్నారు.

### మహిళల బాధ వర్ణనాతీతం

ప్రతి శనివారం జరిగే సంతలో కనీస సౌకర్యాలు లేవు. సంతకు వచ్చే మహిళలు, వృద్ధులు కాలకృత్యాలు తీర్చుకోవాలంటే పొలాలు, ముళ్లపొదలు చాటుకు వెళ్లాల్సిందే. తాగేందుకు మంచినీరు లేక ఇక్కట్లు పాలవుతున్నారు. ఉన్నా నీరు తాగేందుకు పనికి రాదు. నేలపై దుకాణాలు ఏర్పాటు చేయడంతో వర్షాలు పడేటప్పుడు సరుకులు తడిసిపోతున్నాయని వ్యాపారులు గగ్గోలు పెడుతున్నారు. సంతకు వచ్చే రైతులు, ప్రజలు కూడా వర్షంలో తడవకుండా చెట్ల కిందకు పరుగెత్తాల్సిందే.



### అంగట్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

కొన్ని సంవత్సరాల నుండి నడుస్తున్న ముల్కనూర్ అంగట్లో సౌకర్యాలు కల్పించి, మెరుగుపరచాలని, కౌంటర్ కు 50 రూపాయలు వసూలు చేస్తూ, లక్షల్లో ఆదాయం వస్తున్నా కనీస సౌకర్యాలు కల్పించకపోవడం దారుణమని అన్నారు.

స్వప్న
మహిళా రైతు

### సత్వరమే వాష్ రూమ్స్ నిర్మించాలి

గత కొన్నేళ్లుగా నడుస్తున్న ముల్కనూర్ అంగట్లో కనీస సౌకర్యాలైన తాగునీరు, వాష్ రూమ్స్ నిర్మించాలని, వర్షా కాలం వస్తే నేలంతా చిత్తడై వర్షంలో తడిసి ముద్దవుతున్నామని, రూమ్స్ నిర్మాణం చేపట్టాలని కోరారు.
- మాధవి
కూరగాయల వ్యాపారి






# టాక్స్ వసూలు ఈ నెల చివర కల్లా చేయాలి

- జిల్లా ఆదనపు కలెక్టర్ పి.రాంబాబు.

సూర్యాపేట,విశాలభారతి:

టాక్స్ వసూలు ఈ నెల చివర కల్లా చేయాలని జిల్లా ఆదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. శనివారం సాయంత్రం ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రెటరీ, కలెక్టర్ సమావేశమందిరం నుండి వెభేక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టాక్స్ వసూలు ఈనెల 20వ తేదీ లోపల 90 శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఎల్ఆర్ ఎస్ 2020కి సంబంధించిన లబ్ధిదారులు ఈనెల 31వ తేదీ లోపల ఫీజు చెల్లించి ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీని పొందాలని లబ్ధిదారులకు కలెక్టర్ తెలిపారు.ఎంపీవోలు షెడ్యూల్ ప్రకారం ఇన్స్పెక్షన్ చేయాలని ప్రజలకు కలెక్టర్ కోరారు. ఈ వేబేక్స్ వీడియో కాన్ఫరెన్స్లో డిపిఓ యాదయ్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరు మార్పుపై పునరాలోచించాలి

సూర్యాపేట,విశాలభారతి:



తెలంగాణ అసెంబ్లీలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును మారుస్తూ సవరణ బిల్లు ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బండారు రాజా శనివారం ఒక ప్రకటనలో స్పందించారు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను సైతం అర్పించిన ఆ మహానుభావుని పేరు మారుస్తూ అసెంబ్లీలో సవరణ చేసి బిల్లు పెట్టడంపై ప్రభుత్వం పునరాలోచించాలన్నారు. పొట్టి శ్రీరాములు పేరు మార్పుపై ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉన్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపి బిల్లు ఆమోదంను ఉపసహరించుకోవాలని తెలిపారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ, ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి యధావిధంగా తెలుగు యూనివర్సిటీ కి పొట్టి శ్రీ రాములు పేరు ఉండే విధంగానే కృషి చేయాలన్నారు.

# ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా. ప్రోత్సాహించినా..కఠిన శిక్షలు తప్పవు

- ఆన్‌లైన్ బెట్టింగ్ ,గేమింగ్ కి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.
- బెట్టింగ్ లపై పోలీస్ నిఘా పెంచాం.
- మోసపూరిత ప్రకటనలు, సందేశాలు నమ్మవద్దు.
- కె.నరసింహ ఐపీఎస్ ఎస్పి సూర్యాపేట జిల్లా.

సూర్యాపేట,విశాలభారతి:

యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పుల పాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడినా..ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా.. ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపిఎస్ శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిందని, ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ప్రజలు, యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారని అన్నారు. ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం, ఆన్లైన్ లో పెయింగ్ గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని అంతర్జాల సంస్థల్లో డబ్బు పెట్టుబడుల వల్ల చాలామంది ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్ నందు పెట్టుబడులు పెట్టడం వల్ల కూడా ప్రజలు మోసాలబారిన పడుతున్నారని అన్నారు. బెట్టింగ్ యాప్ లు చాలా ప్రమాదకరమైనవని , వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయటకు రావడం ఇబ్బంది అవుతుందని , యాప్ నిర్వాహకుల నుండి బెదిరింపులు వస్తాయి అన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ కి బానిసలుగా మరి అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని. ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్ఫ్లున్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతోందని వీటి కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లు ఆయా యాప్ నిర్వహకుల సూచనల మేరకే ఆపరేట్ చేయబడుతాయని, ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ ప్రాక్టీస్ ఉంటుందని ఫేక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు,యువత అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100 కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దని, ఆన్‌లైన్ బెట్టింగ్ , ఆన్‌లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం,
26.10.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## లేడీస్ ఐపీఎల్-3 విజేత ముంబయి

తరువాయి భాగం: చేసుకుంది. 150 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ జట్టు 9 వికెట్ల నష్టానికి 141 పరుగులకు పరిమితమైంది. రోడ్రిగ్స్ (30), మరిజేన్ కాప్ (40) మినహా పెద్దగా ఎవరూ రాణించలేదు. ముంబయి బౌలర్లలో బ్రంట్ 3 వికెట్లు పడగొట్టగా.. అమీలియా కెర్ 2, ఇస్మాయిల్, మ్యాథ్యూస్, ఇషాక్యూ తలో వికెట్ తీశారు. దీంతో డబ్ల్యూపీఎల్ చరిత్రలో వరుసగా మూడోసారి ఫైనల్‌కు వెళ్లి ఒక్కసారి కూడా విజయం సాధించని జట్టుగా ఢిల్లీ నిలిచింది. మొదట టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబయి నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. హర్మన్‌ప్రీత్ కౌర్ (66; 44 బంతుల్లో 9×4, 2×6) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. నాట్ సీవర్ (30) ఫర్వాలేదనిపించింది. కమలిని (10), అమన్‌జోత్ కౌర్ (14*), సంస్కృతి గుప్తా (8*) పరుగులు చేశారు. అమేలియా కెర్ (2), సజీవన్ సజన (0) నిరాశపర్చారు. ఢిల్లీ బౌలర్లలో మరిజేన్ కాప్ 2, జెస్ జోనాస్సెన్ 2, చరణి 2, అన్నాబెల్ సదర్లాండ్ ఒక వికెట్ పడగొట్టారు. లక్ష్య ఛేదనకు దిగిన ఢిల్లీకి ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. మూడు ఓవర్లలోపే ఓపెనర్లు మెగ్ లాన్నింగ్ (13), షెఫాలీ వర్మ (4) పెవిలియన్‌కు చేరారు. బ్రంట్ బౌలింగ్‌లో లాన్నింగ్ బౌల్డ్ కాగా.. ఇస్మాయిల్ వేసిన మూడో ఓవర్ చివరి బంతికి వర్మ వికెట్ల ముందు దొరికి పోయింది. జోనాసేన్ (13) ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేసినప్పటికీ.. అమీలియా కెర్ బౌలింగ్‌లో భాటియాకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది.



## గూడెం ఇంట కళ్యాణ వైభోగం

- ఘనంగా 'గూడెం సంతోష్ రెడ్డి' వివాహ వేడుకలు
- పెద్ద ఎత్తున హాజరైన రాజకీయ నేతలు, సన్నిహితులు
- వధూవరులకు టీటీడీ వేద పండితుల ఆశీర్వచనం

**పటాన్ చెరు,విశాలభారతి**

గూడెం ఇంట కళ్యాణ వైభోగం సంబురంగా సాగింది. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డి ప్రధమ కుమారుడు సంతోష్ రెడ్డి సంగీత ల వివాహం హైదరాబాద్ లోని హైటెక్స్ హాల్లో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. టీటీడీ నుంచి హాజరైన వేద పండితులు ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. ఈ వివాహానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ముఖ్య రాజకీయ నాయకులతోతో పాటు పలువురు పారిశ్రామికవేత్తలు, అధికారులు, పటాన్ చెరు నియోజకవర్గం ప్రజలు హాజరై గూడెం ఆతిథ్యాన్ని స్వీకరించి వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల దంపతులు, మాజీ మంత్రులు హరీష్ రావు, మల్లారెడ్డి,తలసాని శ్రీనివాస్ యాదవ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, వద్దిరాజు రవిచంద్ర, సురేష్ షెట్కార్, టిటిడి మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, దానం నాగేందర్, అరికెపూడి గాంధీ, బండారు లక్ష్మారెడ్డి, సుధీర్ రెడ్డి, మాణిక్ రావు, అనిరుద్ రెడ్డి, ఎమ్మెల్సీలు శంభిపూర్ రాజు, శేరి సుభాష్ రెడ్డి, యెగ్గే మల్లేశం, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నవీన్ రావు, మాజీ ఎమ్మెల్యేలు జగ్గారెడ్డి, క్రాంతి కిరణ్ లతో పాటు అరబిందో ఎండి నిత్యానంద రెడ్డి, హెట్టిరో ఎండి సుధాకర్ రెడ్డి, కాంటినెంటల్ చైర్మన్ గురు రెడ్డి బ్రదర్స్, ఐజి సత్యనారాయణ, సీఎం రేవంత్ రెడ్డి బ్రదర్స్ కొండల్ రెడ్డి, తిరుపతిరెడ్డి లతో పాటు పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.







## జీవో నం.118 పేరిట చెల్లని కాగితాన్ని ఇచ్చి మోసం చేశారు

- ప్రభుత్వంతో మాట్లాడి మాకు న్యాయం చేయండి
- మధుయాష్కీగౌడ్ తో బి.ఎన్.రెడ్డి నగర్ కాలనీ సంఘాల ప్రతినిధుల విన్నపము
- సుధీర్ రెడ్డి ఓట్ల కోసం మిమ్మల్ని మోసం చేశారు..
- శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తా
- మధు యాష్కీ గౌడ్.

**ఎల్బీనగర్ ,విశాలభారతి:**

రాజకీయ లబ్ధి కోసం మునుగోడు ఉప ఎన్నిక ఓట్ల కోసం గత ప్రభుత్వం, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హడావుడిగా జీవో నం.118 తీసుకువచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. మిగిలిన వారికి కూడా 118 జీ వో ద్వారా మళ్లీ కన్వినియెన్స్ డీడ్ లు ఇప్పిస్తానని మరోసారి మోసం చేసేందుకు ఎమ్మెల్యే ప్రయత్నాలు చేస్తున్నాడని విమర్శించారు. జిల్లా ఇన్చార్జ్ మంత్రి, కలెక్టరు తో ఇప్పటికే ఈ విషయంపై మాట్లాడడం జరిగిందన్నారు. దిష్టిబొమ్మలాగా మాజీ సీఎం ఫోటో తో ఉన్న కన్వీనియన్స్ డీడ్ కాకుండా.. మీరు కష్టపడి కొనుక్కున్న ఆస్తికి పూర్తి హక్కు లభించేలా.. శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వంతో మాట్లాడుతాను అన్నారు. ఇప్పటికే ఈ విషయం సీఎం దృష్టిలో ఉందని, సీఎం ని కలిసే కంటే ముందే.. కాలనీ సంక్షేమ సంఘాలు, అధికారులతో కలిసి పరిష్కారం కోసం ఒక నివేదికను రూపొందిద్దాం అన్నారు. కొందరు నాయకుల్లాగా పలుమార్లు సీఎంను, మంత్రిని కలిసి కేవలం ఫోటోలు దిగి ప్రచారం చేసుకోవడం తనకు ఇష్టం ఉండదని.. పరిష్కార దిశగా ఈ విషయంపై కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**పార్కులు రోజు తెరుచుకుని ఉంటాయి.. కళ్ళు తెరిచి చూడండి**

బి.యన్.రెడ్డి నగర్ ఫేస్ 3 కాలనీలో హెచ్ఎండిఏ నిర్మించిన పార్కును, బి.ఎన్.రెడ్డి నగర్ ఆడిటోరియం వద్ద ఉన్న పార్కును మధుయాష్కీ సందర్శించారు. పార్కులను ప్రజలు వినియోగించుకుంటున్న తీరును తెలుసుకున్నారు. తాళాలు వేసి ఇబ్బందులు పెడుతున్నారా ? అని అడగగా.. అలా ఏమీ లేదని, రోజూ పార్కుల్లో వాకింగ్ చేసుకుంటున్నట్లు వివరించారు. పార్కులను తెరవడం లేదంటూ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేస్తున్న తప్పుడు ఆరోపణలను ఖండించారు. ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకుంటే ఎమ్మెల్యే తప్పుడు మాటలు మాట్లాడడం విడ్డూరం అని మధుయాష్కీ పేర్కొన్నారు. వాటిని అధికారికంగా ఎప్పుడు ప్రారంభిస్తారు అనే విషయాన్ని ప్రోటోకాల్ ప్రకారం అధికారుల సూచన మేరకు మంత్రిగారు , ఇతర ప్రజాప్రతినిధులు ప్రారంభిస్తారని అన్నారు. ప్రారంభోత్సవం చేసినా, కొంత ఆలస్యమైనా.. ప్రజల వినియోగానికి ఎక్కడ ఇబ్బందులు లేవని.. పార్కుల్లో స్వేచ్ఛగా ప్రజలు రోజూ వినియోగించుకున్నారన్నారు. పార్కుల్లో ప్రజలు వాకింగ్ చేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే కళ్ళు తెరిచి చూడాలని సూచించారు. అబద్ధాలతో రాజకీయం చేయటం సిగ్గుచేటన్నారు. కాగా బి.ఎన్.రెడ్డి నగర్ ఫేజ్ 3 పార్కును ఆనుకొని అటవీ ప్రాంతంలో మురుగునీరు నిలుస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నామని, దోమల బెడద పెరిగిందని స్థానికులు వివరించారు. సమస్య పరిష్కరించాలని అక్కడికి వచ్చిన డిప్యూటీ కమిషనర్ యాదయ్య కి సూచించారు. కాగా హెచ్ఎండిఏ పార్కులో మిగిలిపోయిన అభివృద్ధి పనులకు సంబంధించి.. హెచ్ఎండిఏ అధికారులు నిజాముద్దీన్, సత్యనారాయణమ్మ కు సూచనలు చేశారు. కొంత స్థలం కోర్టు వివాదంలో ఉన్నందున.. కోర్టులో వివాదాన్ని తొందరగా పరిష్కరించేలా కృషి చేయాలని, ఇందుకు తనకు తెలిసిన న్యాయవాదులకు కూడా చెప్పి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి , బిఎన్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు మకుటుం సదాశివుడు , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, బుడ్డా సత్యనారాయణ, శ్రీపాల్ రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, యువజన కాంగ్రెస్ నేత గణేష్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, వినయ్ పటేల్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , కేవీయన్ రెడ్డి, దాము మహేందర్ యాదవ్, స్వర్ణ మాధవి, వింజమూరి శ్రావణ్ రెడ్డి, కోటగిరి శ్రీనివాస్ , గుర్రం చంద్రశేఖర్ , కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పురుషోత్తం రెడ్డి, ధనరాజ్ , ప్రదీప్ రెడ్డి , దామోదర్ రెడ్డి , అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## 19 నుంచి వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు

- వాల్ పోస్టర్ ఆవిష్కరించిన కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు,విశాలభారతి**

గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు ఈ నెల 19 నుంచి 27 వరకు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కాట శ్రీనివాస్ గౌడ్ ను మహోత్సవానికి పాల్గొనాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, భక్తుల సౌకర్యాల కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. మద్ది ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివానందం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన దండెం రాంరెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామవాసులు చెలిమండ వెంకటమ్మ లింగయ్య దంపతుల ఆహ్వానం మేరకు శనివారం నాగోల్ లోని పివిఆర్ కన్వెన్షన్ హాల్లో జరుగుతున్నటువంటి వారి మనవరాలు విజయలక్ష్మి రవితేజల వివాహ వేడుకలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ నాయకులు దండం రామిరెడ్డి కార్యక్రమంలో గడ్డం లింగయ్య,ఇంద్ర, పవన్, మహేష్,చక్రి గణేష్ సాయి, సన్నీ,గిరిధర్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.



## పేద ముస్లిలకు నిత్యావసర సరుకులు పంపిణీ

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా,విశాలభారతి:**

ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని అనుపురం ఫంక్షన్ హాల్ దగ్గరలో గల మాజిద్ లో రియాజ్ ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు రంజాన్ పండుగ సందర్భంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఎన్నో యేండ్ల నుండి పేద ముస్లిం మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న రియాజ్ ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి , స్థానిక కార్పొరేటర్ శిరీష రెడ్డి మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు , బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, కుమార్ స్వామి, మానెమ్మ, బాల రాజు, రహీం తదితరులు పాల్గొన్నారు.

## నేడే మల్లన్న జాతర

- యాదవుల కుల దైవం మల్లన్న
- కొప్పూరులో రెండు రోజుల జాతర
- యాదవ సంఘం నాయకులు గద్ద కుమారస్వామి

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

మండలంలోని కొప్పూర్ గ్రామంలో ప్రతి ఏటా జరిగే మల్లన్న బోనాల రెండు రోజుల జాతరను విజయవంతం చేయాలని యాదవ సంఘం నాయకులు గద్ద కుమారస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మల్లన్నకు బోనము సమర్పించి మొక్కులు తీర్చుకుంటారని, మల్లన్నను యాదవుల కులదైవంగా కొలుస్తారని తెలిపారు. మల్లన్న



జాతరలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొంటారని, కులాలకు అతీతంగా బోనాలు సమర్పిస్తారని అన్నారు. తమ కోరికను నెరవేరిస్తే మల్లన్న దేవునికి భక్తులు బంగారాన్ని (బెల్లం) పంచి పెట్టడం లేదా గొర్రెలు, మేకలను సమర్పిస్తారని అన్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీ, గ్రామపంచాయతీ పాలకవర్గం అన్ని రకాల వసతులు కల్పించినట్లు చెప్పారు. అంతేకాకుండా గ్రామస్తులంతా భక్తితో జాతరకు వచ్చిన భక్తులకు సేవలు అందిస్తారని అన్నారు.



## తల్లిదండ్రుల గురువుల రుణం తీర్చుకోలేనిది

- శ్రీ చైతన్య జోన్ ఏజీఎం టి.సతీష్

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**

జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకున్నప్పుడే ఆ జన్మకు సార్ధకత చేకూరుతుందని శ్రీ చైతన్య జోన్ ఏజీఎం టి.సతీష్ అన్నారు. శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం భారతదేశం సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా తల్లిదండ్రులకు పాదపూజ అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏజీఎం సతీష్ మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడం గొప్ప విషయమని, తల్లిదండ్రుల గొప్పదనాన్ని చాటి చెప్పేలా విద్యార్థులకు సాంప్రదాయాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యం సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేసిందని,అందులో భాగంగానే తల్లిదండ్రుల గొప్పదనం పిల్లలకు తెలిసేలా ఇలాంటి అరుదైన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పసిడి కలశాలతో పాదపూజ చేసుకోగా తల్లిదండ్రులు వారికి దీవెనలు అందించారు.

అనంతరం శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి శమంతకమణి మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు పూర్వ విద్యార్థుల నుండి ఎన్నో నేర్చుకోవాల్సి ఉందని, జన్మనిచ్చిన తల్లిదండ్రులను, విద్యా బోధన చేసి మనకు జ్ఞానాన్ని ప్రసాదించిన గురువులను మన తుది శ్వాస వరకు గుర్తించుకోవాలన్నారు. తల్లిదండ్రులు గురువుల విలువలను గుర్తించని చదువు వ్యర్థమని, చదువుకు సంస్కారం తోడైనప్పుడే ఆ మనిషి జన్మకు సార్థకత చేకూరుతుందని అన్నారు.ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఎం. వెంకట్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎస్. జితేందర్, ప్రైమరీ కోఆర్డినేటర్ జి. సోమేశ్వరి, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ ప్రీతి శ్రీవాస్తవ, ఏవో శేఖర్, డీన్ శంకర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
26.10.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## అక్రమంగా తరలిస్తున్న పిడియస్ బియ్యం పట్టివేత



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పిడియస్ బియ్యం పట్టుకున్నారు. ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం బంజారా కాలానికి చెందిన మేగవత్ శ్రీను (35) తండ్రి బన్సీ మరియు కనవత్ రాము (44) తండ్రి బద్రు అను ఇద్దరు వక్తులు తొర్రూర్ గ్రామం ఇంజాపూర్ రోడ్డు నందు ప్రజా పంపిణి వ్వవస్థకి సంబంధించిన 07 క్వింటల్ల బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్నారు.ఆటోలు తనిఖీలు చేయగా అక్రమంగా తరలిస్తున్నట్లు బియ్యం పట్టుకున్నమని ఆటో ను సిజ్ చేసి నిందుతులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.




## ఎండుతున్న పంటలకు సాగు నీరు విడుదల చేయాలి

**తొర్రూరు, విశాలభారతి:**
ఎండుతున్న పంట పొలాలకు సాగునీరు విడుదల చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కమిటీ కార్యదర్శి ,ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని మడిపల్లి శివారులో ఆకేరు వాగు బ్రిడ్జి పై ధర్నా చేశారు. ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు అశోద యాకూబ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ మండలంలోని మడిపల్లి, సోమవరపుకుంట, రామన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల రైతుల పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని, వరి పంట ఎండిపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ఆదుకోనియెడల రైతులు ఆందోళనకు దిగవలసిన అవసరం ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం అధికారులు స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాశం యాకయ్య,నలమాస సంపత్,చీరబోయిన వెంకట నారాయణ,కాసమల్ల వెంకటయ్య, బొంతు దేవరాజ్,దేవరాజ్ సురేష్,బానోత్ వెంకన్న,చీకటి సంపత్,సూర ఎలెందర్,మల్లెల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమార్కులపై విక్రమార్కుడిలా తహసీల్దార్ అద్దంకి నరేష్

- అనుమతి లేని ఇసుకను సంబధిత జెసిబిని సీజ్ చేసిన రెవెన్యూ పోలిస్ శాఖ వారు
- అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలే ఎస్ఐ రాజ్ కుమార్




**పినపాక, విశాలభారతి :**
భద్రదికొత్తగూడెం, పినపాక మండలం ఇ.బయ్యారం క్రాస్ రోడ్లో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో అధికంగా ఇసుక నిల్వలు ఉండడంతో అటుగా వెళుతున్న అక్షరం ప్రతినిధి కొంపెల్లి సంతోష్‌కెమెరాకు చిక్కాయి. ఇసుకకు అనుమతి ఉందా లేదా అని అనుమానంతో సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేయడం ద్వారా వెంటనే స్పందించిన రెవెన్యూ ,పోలీస్ యంత్రాంగం నిమిషాల వ్యవధిలోనే తహసిల్దార్ అద్దంకి నరేష్ బంకుకు చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న ఇసుకకు ఎటువంటి అనుమతి లేకపోవడంతో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 20ట్రాక్టర్ల ఇసుకను, సంబంధిత జెసిబి ని సీజ్ చేశారు. ఇండియన్ ఆయిల్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే పక్కనే ఉన్న ఇటుక బట్టిలో నిల్వ ఉంచిన ఇసుకను సైతం సీజ్ చేశారు. ఎవరైనా సరే ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ఇసుక అక్రమ రవాణా చేపడితే ఎంతటి వారినైనా సరే ఉపేక్షించేది లేదన్నారు. మండలంలో ఎవరైనా ఎక్కడైనా సరే ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లయితే తమకు సమాచారాన్ని ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తాహసీల్దార్ సమ్మయ్య , ఆర్ ఐ గణపతి, హెడ్ కానిస్టేబుల్ దిలీప్ కుమార్, సెక్రటరీ చంద్రకుమార్ పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై పోరుబాట

**కోదాడ, విశాలభారతి:**
మునగాల మండల పరిధిలోని కొక్కిరేణి, తిమ్మారెడ్డి గూడెం గ్రామాలలో సిపిఎం కొక్కిరేణి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పరచాలని గ్రామాలలో రేషన్ కార్డులు, ఇండ్లు వికలాంగుల, వితంతు, వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలని, గ్రామాలలో డ్రైనేజీ సమస్యలు, రైతుబంధు రైతు భరోసా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు ములకలపల్లి ఝాన్సీ, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు చిన్న సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు ములకలపల్లి సైదులు, గ్రామ మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ రావులపెంట వెంకన్న, బ్రహ్మం, సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ శంబయ్య, డివైఎఫ్ఐ గ్రామ నాయకులు మామిడి గురుమూర్తి, ఇంటూరి హుస్సేన్, మంద శ్రీరాములు పేరబోయిన నాగలింగం, నూక లింగయ్య, రాంపంగు సైదమ్మ, మేరీగ లక్ష్మి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే పాయం భేటీ

- అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం పట్ల హర్షం
- ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటుకు 200 కోట్ల నిధులు



**మణుగూరు, విశాలభారతి:**
ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా తెలంగాణలో విద్యా వ్యవస్థను సీఎం రేవంత్ రెడ్డి తీర్చి దిద్దుతున్నారని, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వెల్లడించారు. శనివారం ఆయన మీడియాకు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. మారుమూల గిరిజన నియోజకవర్గమైన పినపాక నియోజకవర్గంకు నిరుపేద విద్యార్థుల ఉన్నత భవిష్యత్తును, దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకోసం తాను చేసిన విజ్ఞప్తిని గుర్తించి, నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తూ, 200 కోట్ల నిధులను ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి కేటాయించారని ఆయన పేర్కొన్నారు. అందుకు కృతజ్ఞతా భావంగా శనివారం సీఎం రేవంత్ రెడ్డితో తాను ప్రత్యేకంగా భేటీ అయి, నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపి, సీఎం రేవంత్ రెడ్డికి భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి వారి తీర్థప్రసాదాలను అందజేసినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో నియోజక వర్గానికి మంజూరైన రెసిడెన్షియల్ స్కూల్ లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్య, సౌకర్యాలు కల్పిస్తామని సీఎం తెలిపారని చెప్పారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రజా ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని రకాల రెసిడెన్షియల్ స్కూళ్లను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తు న్నట్లు, వీటిని ఇకపై 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు'గా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్యాంప్‌సలు ఏర్పాటు చేస్తారని, ఇందుకోసం రూ.5000 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.




## కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- తెల్లాపూర్ ను తెలంగాణ పూరంగా మార్చుకుందాం
- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు
- తెల్లాపూర్‌లో సబ్ పోస్ట్ ఆఫీస్ ప్రారంభించిన ఎంపీ

**పటాన్ చెరు,విశాలభారతి**
కేంద్ర ప్రభుత్వ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారు. శనివారం రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో సబ్ పోస్ట్ ఆఫీస్ ను మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇక్కడికి వచ్చినప్పుడు సాఫ్ట్వేర్ ఉద్యోగులు ఇక్కడ పోస్ట్ ఆఫీస్ కావాలని కోరడం జరిగిందన్నారు. పోస్ట్ ఆఫీస్ లేకపోవడంతో బీహెచ్‌ఈఎల్, చందానగర్ వెళ్లాల్సిన వస్తుందని వారు తెలిపినట్టు చెప్పారు. వారితో పాటు స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా పోస్టల్ అధికారులతో మాట్లాడి సబ్ పోస్ట్ ఆఫీస్ ను ప్రారంభించినట్టు తెలిపారు. ప్రజలకు సంబంధించిన ఆధార్ కార్డు, బ్యాంకు కార్డులు, మిగతావి ఏవైనా పోస్ట్ ఆఫీస్ ద్వారానే ప్రజలకు చేరువవుతాయని చెప్పారు. పోస్ట్ ఆఫీస్ సేవలను ఈ ప్రాంత ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెల్లాపూర్ పట్ల తనకు ప్రత్యేక అభిమానం ఉన్నదని, తెల్లాపూర్ అసలు పేరు తెలంగాణ పురం అని చెప్పారు. తెల్లాపూర్ లో తెలంగాణపురంగా పేరు మార్పునకు తనవంతు కృషి చేస్తానని ఎంపీ రఘునందన్ రావు హామీ ఇచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని చెప్పారు. మెదక్ పార్లమెంటు పరిధిలో కొన్నిచోట్ల పోస్ట్ ఆఫీస్ సమస్యల పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పోస్టల్ అధికారి మురళి కుమార్, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ ఎం.సంగారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మల్లేపల్లి బుచ్చిరెడ్డి, తెల్లాపూర్ బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు రాంబాబు, మాజీ కౌన్సిలర్ శంషాబాద్ రాజు, తదితరులు పాల్గొన్నారు.





## భారతి నగర్ అభివృద్ధికి నిధులివ్వండి

- కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి
- జోనల్ కమిషనర్ కు ప్రతిపాదనలు అందజేత

**పటాన్ చెరు,విశాలభారతి**
భారతీయ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం శేరిలింగంపల్లి జోనల్ కార్యలయంలో కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సుమారు 2 కోట్ల కొత్త ప్రతిపాదన పనుల గురుంచి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. భారతీనగర్ డివిజన్ పరిధిలోని బొంబాయ్ కాలనీలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం, రైతు బజార్ పార్కింగ్ ప్రాంగణంలో గ్రిల్స్ ఏర్పాటు చేయాలని, మ్యాక్ సొసైటీ కాలనీలో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు విడుదల చేసి త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని కోరారు. హెచ్ఐజి కాలనీ, ఎల్ఐజి కాలనీలో సి.సి రెడ్లు, ఎల్ఐజి కాలనీ కమ్యూనిటీ హాల్ రోడ్డు ప్రక్కన వాటర్ డ్రెయిన్ పనులకు ప్రతిపాదనలు ఇవ్వడం జరిగింది. డివిజన్ పరిధిలోని పరిశుభ్రత, స్వచ్ఛ ఆటోల గురుంచి అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ప్రతి రోజు తగిన శ్రద్ధ పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలి అని కోరారు. అలాగే బిడిఎల్ కాలనీ ఓపెన్ జిమ్ పరికరాలు రిపేర్ చేయాలని, సర్కిల్ 22 కి ట్రి పృన్సింగ్ వెహికల్ ఏర్పాటు చేయాలని అని కోరారు. త్వరలో అన్ని మంజూరు చేసే విధంగా చూస్తానని హామి ఇవ్వడం జరిగింది. వీటన్నిటికీ జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలో పనులను పరిశీలించి మంజూరు చేయిస్తానని జోనల్ కమిషనర్ హామి ఇచ్చినట్టు కార్పొరేటర్ సింధు తెలిపారు.



## క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

- పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య

**కోదాడ, విశాలభారతి:**
కోదాడలో నేటి నుంచి మూడు రోజుల పాటు జరిగే పెన్షనర్ల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు పెన్షనర్లు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య కోరారు. శనివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి తో కలిసి వారు మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర స్థాయిలో పెన్షనర్లకు క్రీడా, సాహిత్య, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నల్లగొండ పార్లమెంటు సభ్యులు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, ఆల్ ఇండియా పెన్షనర్స్ సమైక్య జనరల్ సెక్రటరీ సుధాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి లింగన్న, సంఘ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 500 మంది పెన్షనర్లు క్రీడా పోటీల్లో పాల్గొంటారని జిల్లాలోని పెన్షనర్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోల్లు రాంబాబు, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, అక్కిరాజు వెంకట్రావు, కార్యదర్శి రఘువర ప్రసాద్, ప్రచార కార్యదర్శి వీరబాబు, ఖలీల్ అహ్మద్, జార్జి, చంద్రశేఖర్, సోమయ్య, వరప్రసాద్, పూర్ణ చంద్రారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



cinema updates

# శ్రద్ధాతో పోలిక..

లాపతా లేడీస్ సినిమాతో అందరి ప్రశంసలు అందుకున్న హీరోయిన్ నీతాన్షీ గోయల్. ఆ సినిమాలో పూల్ కుమారీ పాత్రలో నీతాన్షీ ఒదిగిపోయిన తీరు అందరినీ మెప్పించింది. లాపాతా లేడీస్ లో అందరికంటే గుర్తుండి పోయే పాత్ర అదే. అందుకే ఇప్పటికీ నీతాన్షీ ఎక్కడైనా కనిపిస్తే అందరూ పూల్ అనే పిలుస్తుంటారు. ఇదిలా ఉంటే రీసెంట్ గా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొని కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించింది. లాపాతా లేడీస్ మూవీ తన లైఫ్ ను ఎంతగానో మార్చేసిందని, ఆ మూవీ రిలీజయ్యాక తాను ఎక్కడికెళ్లినా అందరూ పూల్ అనే పిలుస్తున్నారని, దానికి తనకెంతోసంతోషంగా ఉందని, ఆ సినిమా తర్వాత తనకు సోషల్ మీడియాలో కూడా ఫాలోయింగ్ పెరిగిందని నీతాన్షీ గోయల్ పేర్కొంది. రీసెంట్ గా తాను షేర్ చేసిన ఫోటోలకు కొంతమంది నెటిజన్ల నుంచి చాలా డిఫరెంట్ రియాక్షన్స్ వచ్చాయని, కొన్ని ఫోటోల్లో తాను శ్రద్ధా కపూర్ లా ఉన్నానని కామెంట్ చేశారని నీతాన్షీ తెలిపింది. అయితే ఆ పోలిక తనను ఏ మాత్రం ఇబ్బంది పెట్టడం లేదని, ఇంకా చెప్పాలంటే ఆ కామెంట్స్ చూసి తానెంతో మురిసిపోయానని నీతాన్షీ తెలిపింది. తనను శ్రద్ధా కపూర్ తో పోల్చడాన్ని కాంప్లిమెంట్ గా తీసుకుంటానని, శ్రద్ధాకు తాను ఎంతో పెద్ద ఫ్యాన్ ని అని, ఆమె లానే తాను కూడా కెరీర్లో రాణించాలనుకుంటున్నట్టు చెప్తోన్న నీతాన్షీ.. శ్రద్ధా డ్యాన్స్ అంటే తనకెంతో ఇష్టమని, ఆమె సన్ సాథియా సాంగ్ తన ఇంట్లో ఎప్పుడూ ప్లే అవుతూనే ఉంటుందని, ఆ స్టెప్పులు కూడా ప్రాక్టీస్ చేస్తున్నట్టు నీతాన్షీ తెలిపింది.నీతాన్షీ గోయల్ యూకే టాప్ 50 ఏషియన్ సెలబ్రిటీస్ లిస్ట్ లో చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై కూడా నీతాన్షీ ఆ ఇంటర్వ్యూలో స్పందించింది. అమితాబ్ బచ్చన్, ప్రియాంక చోప్రా లాంటి టాప్ సెలబ్రిటీస్ ఉన్న లిస్ట్ లో స్థానం దక్కించుకోవడం నిజంగా తన అదృష్టమని, ఈ విషయంలో తనకెంతో గర్వంగా ఉందని నీతాన్ని చెప్పింది.



# ఆనందం మామూలుగా లేదుగా!

ఓ వైపు హీరోగా, మరోవైపు నిర్మాతగా నాని వరుస సక్సెస్‌లు అందుకుంటూ ఫుల్ జోష్ లో ఉన్నాడు. నేచురల్ స్టార్ నాని తన సొంత నిర్మాణ సంస్థ వాల్ పోస్టర్ సినిమాస్ బ్యానర్ లో టాలెంట్ ఉన్న డైరెక్టర్లను ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే తన బ్యానర్ నుంచి ప్రశాంత్ వర్మ, శైలేష్ కొలను లాంటి డైరెక్టర్లు ఇండస్ట్రీకి పరిచయమయ్యారు.ఇప్పుడు తాజాగా నాని కోర్టు అనే సినిమా ద్వారా మరో టాలెంటెడ్ డైరెక్టర్ ను ఇండస్ట్రీకి పరిచయం చేశాడు. మార్చి 14న రిలీజైన కోర్టు సినిమాకు ఆడియన్స్ నుంచి మాత్రమే కాకుండా విమర్శకుల నుంచి కూడా మంచి ప్రశంసలొస్తున్నాయి. ఈ సినిమాలో ప్రియదర్శి, హర్ష్ రోషన్, శ్రీదేవి, సాయి కుమార్, శివాజీ, రోహిణి ముఖ్య పాత్రల్లో నటించారు.కోర్టు సినిమా బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ టాక్ ను సొంతం చేసుకున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ మొత్తం నవ్వుతూ ఫోటో దిగగా, ఆ ఫోటోను నాని తన ట్విట్టర్ అకౌంట్ లో పోస్ట్ చేస్తూ, తమ సినిమాను ఆదరిస్తున్న ఆడియన్స్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ హ్యాపీ ఫేసెస్ కు రీజన్ గా నిలిచిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు అంటూ నాని ఫోటోలను పోస్ట్ చేస్తూ రాసుకొచ్చాడు.ఈ ఫోటోలో నానితో పాటూ కోర్టు టీమ్ మొత్తం ఉంది. రామ్ జగదీష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాకు బేబీ ఫేమ్ విజయ్ బుల్గానిన్ సంగీతం అందించారు. ఇక నాని విషయానికొస్తే ప్రస్తుతం హిట్3తో పాటూ ది ప్యారడైజ్ సినిమాలతో నాని బిజీగా ఉన్నాడు. హిట్3 తర్వాత నాని మెగాస్టార్ చిరంజీవితో కూడా సినిమాను నిర్మించనున్న విషయం తెలిసిందే.





# ఇలా హీటెక్కిస్తే ఎలా?

తెలుగు ప్రేక్షకులకు మల్లేశం చిత్రంతో పరిచయమైన అనన్య నాగళ్ల, అప్పట్లో తన సహజమైన నటనతో మంచి పేరు తెచ్చుకుంది. ఓ గ్రామీణ యువతిగా కనిపించిన ఆమె, ఆ సినిమాతోనే నటిగా తన స్థానాన్ని నిలబెట్టుకుంది. అయితే అనన్య కెరీర్‌ను పరిశీలిస్తే, ఆమె ప్రయాణం కేవలం నటనతోనే కాకుండా గ్లామర్ వైపు కూడా యూ టర్న్ తీసుకుంటున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.వకీల్ సాబ్ వంటి సినిమాల్లో తన మృదువైన నటన చూపించినప్పటికీ, ప్రస్తుతం సోషల్ మీడియాలో తన గ్లామరస్ లుక్స్‌తో మరో లెవల్ క్రేజ్ తెచ్చుకుంటోంది. ఇటీవల అనన్య నాగళ్ల ఫొటోషూట్స్ ట్రెండ్ అవుతున్నాయి. మరింత బోల్డ్ అవతారం ఎత్తిన అనన్య, తన స్టైల్‌ను పూర్తిగా మార్చేసింది. ఆమె షేర్ చేసిన సారీ ఫొటోలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అవుతున్నాయి. పసుపు రంగు చీరలో, క్లోజ్-ఫిట్ బ్లౌజ్‌తో ఒంటిపై కాంతిని మెరిపిస్తూ ఆమె ఇచ్చిన హొయలే వేరు. కిల్లింగ్ లుక్స్‌తో, కళ్లతో మాట్లాడే అందంతో ఆమె ఫొటోలు వైరల్ అయ్యాయి. ఒకప్పుడు క్లాసిక్ పాత్రల్లో మాత్రమే కనిపించిన అనన్య, ఇప్పుడు ఫుల్ గ్లామరస్ అవతార్‌లో దర్శనమిస్తోంది. ఇది చూసిన నెటిజన్లు, ఇమే మల్లేశం భామననే.. అంటూ ఆశ్చర్యపోతున్నారు. ప్రత్యేకంగా, ఆమె తన సోషల్ మీడియా ఫాలోయింగ్‌ను పెంచుకునే దిశగా ముందుకు సాగుతుందనే అభిప్రాయం కలుగుతోంది. డిజిటల్ ప్రపంచంలో యాక్టివ్‌గా ఉంటూ, నిత్యం హాట్ ఫొటోషూట్‌లతో ఫ్యాన్స్‌ను ఉర్రూతలూగిస్తోంది. ఇటీవల ఆమెను వెబ్‌సిరీస్‌లు, మిడియం రేంజ్ సినిమాలు కూడా పలకరిస్తున్నాయట. ఆమె గ్లామర్ గేమ్ మరింత పెంచుకుంటూ వెళితే, టాలీవుడ్‌లో టాప్ గ్లామరస్ హీరోయిన్‌గా మారేందుకు సమయం చాలా దూరం లేదని అంటున్నారు. సినిమాల్లోనే కాకుండా సోషల్ మీడియాలోనూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారిన అనన్య నాగళ్ల, భవిష్యత్తులో మరింత వైవిధ్యమైన పాత్రలతో రాణిస్తుందా లేక ఫుల్ గ్లామర్ రూట్‌లోకి వెళ్లిపోతుందా? అనే చర్చ మాత్రం ఇండస్ట్రీలో నడుస్తోంది. ఏదేమైనా, ఆమె తాజా గ్లామరస్ ఫొటోషూట్‌లు మాత్రం టాలీవుడ్ వర్గాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారాయి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.